ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
సోమవారం 11 నవంబరు 2024 | 5



నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్

అమలాపురం టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా కలెక్టరేట్‌లోని గోదావరి భవనలో నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

డీఎస్సీ ఎప్పుడో!

- డీఎస్సీ నోటిఫికేషన్‌కు జాప్యం..
- నిరాశలో నిరుద్యోగులు
- 4న విడుదలైన టెట్ ఫలితాలు..
- 6న ప్రకటన రాకపోవడంతో నిరాశ
- అమల్లోకి ఎమ్మెల్సీ కోడ్..
- సాంకేతిక కారణాలతో ఆలస్యం
- ఉమ్మడి జిల్లాలో 1346 ఖాళీలు
- తప్పని ఎదురుచూపులు



కాకినాడ రూరల్,నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అభ్యర్థులకు ఎదురుచూపులు తప్పడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీని విస్మరించింది. ఆ ఐదేళ్లూ అభ్యర్థులకు ఎదురుచూపులే మిగిలాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించింది.రాష్ట్రవ్యాప్తంగా 16,347కుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు చేసింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌ను నిర్వహించి ఫలితాలు ప్రకటించింది. ఈ ఫలితాలు 4న విడుదల కావడంతో 6న డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని భావించారు. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు కోచింగ్ తీసుకుంటూ డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. కొన్ని సాంకేతిక కారణాలు, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలుతో పాటు అభ్యర్థుల వయస్సు పెంపు తదితర సమస్యలపై స్పష్టమైన నిర్ణయం రావాల్సి ఉన్నందున కొన్ని అనివార్య కారణాలతో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన వాయిదా పడింది. కానీ ఆ సమస్యలన్నింటినీ సరిచేసి కోడ్ ముగిసిన తర్వాత మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువరిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో తమకు మళ్లీ ఎదురుచూపులు తప్పడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఖాళీలివీ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 1346 ఉపాధ్యాయ ఉద్యోగాలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నట్టు సమాచారం. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఆంగ్లం 94, తెలుగు 78, హిందీ 77, గణితం 60, ఫిజికల్ సైన్స్ 69, బయాలాజికల్ సైన్స్ 99, సోషల్ స్టడీస్ 130, ఫిజికల్ ఎడ్యుకేషన్ 201, ఎస్జీటీలు 365, పీజీటీ, టీజీటీ, ప్రిన్సిపాల్స్ మొత్తం 171 ఖాళీలు అన్నీ కలిపి డీఎస్సీ ద్వారా భర్తీ కానున్నట్టు తెలిసింది.వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.నోటిఫికేషన్‌కు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 90 వేల మంది కిపైగా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.





మిల్లర్ల గుర్రు

- ప్రభుత్వానికి, మిల్లర్లకు మధ్య కోల్డ్ వార్
- ధాన్యం కొనుగోలుకు మిల్లర్ల విముఖత
- ఆన్‌లైన్‌లో కనిపించని మిల్లుల జాబితా
- అయోమయంలో రైతులు
- బియ్యం పాడవడంపై బాధ్యులను చేయడాన్ని నిరసిస్తూ మిల్లర్లు సహాయ నిరాకరణ
- 162 మిల్లులకు 12 మాత్రమే ఇచ్చిన బ్యాంకు గ్యారంటీ

మండపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి):

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యంను తీసుకునేందుకు మిల్లర్లు ప్రభుత్వానికి బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం పేదలకు అందించే ఫోర్టిఫైడ్ 100 కిలోల బస్తాలో (ఎఫ్ఆర్‌కే) మిశ్రమం ఒక కిలో కలుపుతుంటారు. గోదాముల్లో నిల్వ చేసిన బియ్యాన్ని ప్రభుత్వ అధికారులు తనిఖీలు నిర్వహించేటప్పుడు బియ్యం నాణ్యత లేదని పాడైపోయాయని తిరస్కరిస్తుండడంతో మిల్లర్లకు ప్రభుత్వానికి మధ్య చిన్నపాటి వివాదం నడుస్తోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైసు మిల్లర్లు ఎవరూ ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వకూడదని రాష్ట్ర సంఘం నిర్ణయించటంతో మిల్లర్లు ఎవరు ముందుకు రాలేదు. దీంతో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు ఆటంకం కలుగుతుంది. జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కేంద్రాలను ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఈ నెల 6న మండపేట మండలం జెడ్.మేడపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సమయంలో వెల్లడించారు. జిల్లాలో 1.53 లక్షల ఎకరాల్లో వరిసాగు చేయగా ధాన్యం దిగుబడి 3.62 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుండగా అందులో 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసేందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఏ రైస్‌మిల్లుకు ధాన్యం పంపించాలన్న దానిపై ఆన్‌లైన్‌లో కనిపించకపోవటంతో రైతు సేవా కేంద్రంలో సిబ్బంది ఇటు రైతులు అయోమయానికి గురవుతున్నారు.

మండపేట, రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో 120కు పైబడి రైస్‌మిల్లులు ఉన్నాయి. కేవలం మండపేట మండలంలోనే 70 వరకు మిల్లులు ఉన్నాయి. మిల్లుకు సంబంధించి బ్యాంకు గ్యారంటీ ఇచ్చినట్టయితే రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం మిల్లులకు చేరుతుంది. లేదంటే నేరుగా రైతులు తమకు నచ్చినవారికి ధాన్యం విక్రయించుకోవాల్సి వస్తుంది.

మిల్లర్ల విముఖత

జిల్లాలో 162 రైస్ మిల్లులు ఉన్నాయని వారందరూ బ్యాంకు గ్యారంటీగా ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూ.200 కోట్ల మేర బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉందని జిల్లా సివిల్ సప్లయ్స్ అధికారి బాలసరస్వతి తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 12 మంది మిల్లర్లు రూ.33 కోట్ల మేర బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని మిగిలిన మిల్లర్లు ఈనెల 11 కల్లా బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు అంగీకరించారని ఆమె తెలిపారు. ఇదిలా ఉంటే రైతులు పండిన పంట కళ్లాల్లో ఉంచుకొనేందుకు భయ పడుతున్నారు. ప్రస్తుతం అల్పపీడనం ప్రభావం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పుడు వర్షం కురిస్తే తమ ధాన్యానికి రక్షణ ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.



అయోమయంలో అన్నదాతలు

రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం ఏ మిల్లుకు పంపించాలో తెలియని అయోమయ పరిస్థితిలో రైతు సేవా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు. గోదాముల్లో నిల్వ చేసిన ఫోర్టిఫైడ్ బియ్యం పాడవటానికి తమకు సంబంధమేమిటని మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు. తమకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు బ్యాంకు గ్యారంటీలను ప్రభుత్వానికి సమర్పించకూడదని నిర్ణయించుకున్నామని మిల్లర్ల సంఘ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. గోదాముల్లో పోషక విటమిన్ బియ్యం పాడవడాన్ని గుర్తించి అధికారులు బియ్యానికి బాధ్యత మిల్లర్లదేనని చెప్పి బియ్యాన్ని వెనక్కితిప్పి పంపుతున్నారని చెప్పారు. అయితే తమకు సంబంధం లేని విషయంలో మిల్లర్లను అధికారులు బాధ్యులుగా చేయడాన్ని మిల్లర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం పాడైతే దానికి సదరు ఎఫ్ఆర్‌కే మిశ్రమం కంపెనీదే బాధ్యత కానీ తమదెలా అవుతుందని మిల్లర్ల ప్రశ్న. ఇదే అంశంపై అధికారులు తనిఖీలు చేసినప్పుడు తమపై వేధింపులకు గురిచేయటం ఎంతవరకు సమంజసమని మిల్లర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

పంటు కదలదా?



కె.గంగవరం, నవంబరు 10:

- ఫెర్రీ రేవు పునఃప్రారంభం ఎప్పుడో..?
- జనం ఇబ్బందులు
- కార్తీకమాసం కావడంతో భక్తుల అవస్థలు
- ప్రయాణ దూరం పెరిగిందని ఆవేదన

కోటిపల్లి-ముక్తేశ్వరం ఫెర్రీ రేవులో రాకపోకల పునరుద్ధరణ కోసం ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. నిత్యం ఇబ్బందులు పడలేక దయతలచాలని అధికారులను కోరుతున్నారు. ముఖ్యంగా ఈ కార్తీక మాసంలో భక్తులు రేవులో రాకపోకలు లేక చాలా అవస్థలు పడాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ ఫెర్రీ రేవుకు కార్తీకమాసంలో ఒక ప్రాముఖ్యత ఉంది. రేవులో ఒక పక్క పవిత్ర పుణ్యక్షేత్రం కోటిపల్లి ఉంది. ఇక్కడ శ్రీ ఛాయాసోమేశ్వరస్వామి వేంచేసియున్నారు. మరో వైపున ముక్తేశ్వరం, అయినవిల్లి క్షేత్రాలు ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు ఇక్కడ సోమేశ్వరుని దర్శించుకుని రేవుకు ఆవలవైపు ఉన్న అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయకుని దర్శించుకుంటారు. అటు శ్రీ సిద్ధివినాయకుని ఆలయానికి వచ్చిన భక్తులు రేవుదాటి కోటిపల్లి శ్రీ ఛాయాసోమేశ్వరుని దర్శించుకుని, పంచారామ క్షేత్రాల్లో ఒక్కటైన ద్రాక్షారామ శ్రీ భీమేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేస్తుంటారు. కార్తీకమాసంలో ప్రతీ సంవత్సరం భక్తులు ఆయా క్షేత్రాలను దర్శించుకునేందుకు వస్తుంటారు. ఈ సంవత్సరం ఫెర్రీలో రాకపోకలు నిలిచిపోవడంతో భక్తులు, యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు.

దూరాభారం..!

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం కోటిపల్లి రేవు దాటిన తర్వాత పది నుంచి పదిహేను కిలోమీటర్లు దూరంలో ఉంది. అందువల్ల రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లోని ప్రయాణికులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రేవు మూసివేయడంతో ఈ నియోజకవర్గాల్లో ప్రజలు సుమారు 50 నుంచి 60 కిలోమీటర్లు అదనపు ప్రయాణం చేస్తేగానీ జిల్లా కేంద్రానికి చేరుకోలేకపోతున్నారు. దీని వల్ల ఆదాయం, శ్రమ, సమయం వృధా అవుతున్నాయి.

మూసివేతకు కారణాలు?

కోటిపల్లి-ముక్తేశ్వరం ఫెర్రీని గతంలో వచ్చిన వరదల కారణంగా మూసివేశారు. జూలై నెలలో గోదావరికి వచ్చిన వరదల కారణంగా ప్రభుత్వ ఆదేశాలతో రేవును మూసివేశారు. సుమారుగా నాలుగు నెలల నుంచి మూసి ఉంది. వరదలు తగ్గి, గోదావరిలో నీటి ఉధృతి తగ్గి 60 నుంచి 80 రోజుల కావస్తుంది. కానీ ఫెర్రీ రేవులో రాకపోకలు పునరుద్ధరించలేదు. దీనికి కారణాలు స్థానికులు రకరకాలుగా చెబుతున్నారు. స్థానిక మంత్రికి రేవు నిర్వాహకులకు పొసగడం లేదని వినికిడి. గత నెలలో రేవు నిర్వహణకు కె.గంగవరం మండల పరిషత్ అధికారులు టెండర్లు పిలిచారు. కానీ టెండర్ల వేసే సమయానికి దానిని రద్దు చేశారు. ఈ రద్దు నిర్ణయం వెనక స్థానిక మంత్రి ఉన్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే రేవు నిర్వహణకు పాట నిర్వహించకపోతే. ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం ఉంది కానీ ఆ దిశగానూ చర్యలు తీసుకోవడం లేదు. ఇది అధికారుల నిర్లక్ష్యంగా పరిగణించవచ్చు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం పోతుంది. ప్రజలు ఇబ్బందులూ పడుతున్నారు. ఏదిఏమైనా రేవులో రాకపోకలు పునరుద్ధరించకపోవడం వల్ల కార్తీకమాసం భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం రేవులో రాకపోకలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అంతర్వేదికి తరలివచ్చిన భక్తజనం

అంతర్వేది, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అంతర్వేది పుణ్యక్షేత్రానికి కార్తీకమాసం కావడంతో సుదూర ప్రాంతల నుంచి భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. వేకువజామున కార్తీకమాస నదీ పుణ్యస్నానాలు ఆచరించారు. తొలి దర్శనంగా క్షేత్ర పాలకుడు నీలకంఠేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనాల కోసం భక్తులు బారులు తీరారు. ఎటుచూసినా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తుల తాకిడి ఎక్కువయ్యే కొద్దీ ఆలయ సిబ్బంది, అధికారులు సౌకర్యాలు ఏర్పాటుచేసి క్యూలైన్లలో స్వామి దర్శనానికి పంపించారు. అనంతరం స్వామివారి నిత్యాన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

ఉత్కంఠభరితంగా..

- అమలాపురంలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు
- 200 మంది క్రీడాకారుల హాజరు
- విజేతలకు నగదు బహుమతులు



విజేతలకు బహుమతులు అందించిన ఎంపీ హరీష్‌మాధుర్

అమలాపురం రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు మెదడుకు పదును పెట్టారు. రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు ఉత్కంఠ భరితంగా నువ్వా నేనా అన్నట్టు ఆదివారం రాత్రి వరకు కొనసాగాయి. కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో సాహిత్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ చదరంగం పోటీలను ఎంపీ హరీష్‌మాధుర్ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబుతో కలిసి ప్రారంభించారు. రూ.5 లక్షల నగదు బహుమతితో తొలిసారిగా ఈ పోటీలను నిర్వహించగా రాష్ట్రం నలుమూలల నుంచి 200 మందికి పైగా చెస్ క్రీడాకారులు హాజరయ్యారు. అంతర్జాతీయ రేటింగ్ కలిగిన చెస్ క్రీడాకారులు వంద మంది పాల్గొన్నారు. రాత్రి నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ సభకు ఎంపీ హరీష్‌మాధుర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదరంగం క్రీడను ప్రభుత్వ పరంగా ప్రోత్సహిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రమైన అమలాపురంలో స్టేడియంను అభివృద్ధి చేసి క్రీడలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. చదరంగం క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా అండదండలు అందిస్తుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు షీల్డులను చెస్ అసోసియేషన్ చైర్మన్ కేవీవీ శర్మ, రాష్ట్ర కార్యదర్శి కవురు జగదీష్, సీఈవో జ్వాలాముఖి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఫణికుమార్, రామసుబ్బారెడ్డి, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ జీవీ కుమార్, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి తాడి వెంకటసురేష్‌కుమార్‌లు అందజేశారు. గుంటూరుకు చెందిన ధూళిపాళ్ల బాలచంద్రప్రసాద్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి గెలుపొంది రూ.50 వేలు నగదు బహుమతిని అందుకున్నాడు. అమలాపురం పట్టణానికి చెందిన ముషిణి అజయ్ రెండో స్థానం సాధించి రూ.30 వేలు, ఏలూరుకు చెందిన సాయిభశ్వంత్ తృతీయస్థానం సాధించి రూ.20 వేలు నగదు బహుమతిని అందుకున్నాడు. ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ఆయా స్థానాల్లో విజేతలుగా నిలిచిన 30 మందికి రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.4 వేలు చొప్పున కేటగిరీల వారీగా నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొత్తలంక సుధీర్, కోశాధికారి పరమట సుబ్రహ్మణ్యం, ముషిణి మురళీధర్, బళ్ల పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



చెస్ పోటీలకు హాజరైన క్రీడాకారులు

అయినవిల్లి..భక్తజన సంద్రం



ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి

అయినవిల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీకమాస ఆదివారం సందర్భంగా అయినవిల్లి శ్రీసిద్ధివినాయకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం ఒకరోజు ఆదాయం రూ.5,21,696 వచ్చినట్టు సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. పంచామృత అభిషేకాలు 4, లఘున్యాస అభిషేకాలు 175, పరోక్ష అభిషేకం 2, ఉండ్రాళ్ల పూజ 5, ప్రత్యేక దర్శనం 484, లక్ష్మీగణపతి హోమం 29, నామకరణం 2, అక్షరాభ్యాసాలు 11, తులాభారం 4, కేశఖండన 3, ఆశీర్వచనం 99, వేదాశీర్వచనం 4, వాహన పూజలు నాలుగు చక్రాలు 15, ద్విచక్ర పూజలు 2, సరస్వతీ పూజ సహిత సప్తనదీ జలాభిషేకం 22, వినాయక సదన్ గదులు1, పులిహోర 2817, లడ్డూ 3552, అన్నప్రసాదం 4500, అన్నప్రసాద విరాళం రూ.2,70,334, మొత్తం ఆదాయం రూ.5,21,696 వచ్చినట్టు ఆలయ ఈవో తెలిపారు.

ప్రతిభాన్వేషణ

కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలకు
ఈ నెల 15లోగా
పేర్లు నమోదు చేసుకోవాలి
8, 9, 10 విద్యార్థులకు అవకాశం

7లో



ఇప్పుడంతా డిజిటల్

చదువులో డిజిటల్ విప్లవం

ప్రత్యేక కథనం 6లో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు..


నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

వార్త..6లో

ఇప్పుడంతా.. డిజిటల్!



ఒక టేబుల్.. దానికి చేర్చి ఒక కుర్చీ..ఆ కుర్చీలో మాస్టారు.. ఆ వెనుకే బ్లాక్ బోర్డు.. దాని ముందు విద్యార్థులు ఇదీ ఒక నాడు తరగతి గది అంటే.. మరి నేడు.. కాలంలో ఎంత వేగంగా మార్పు వచ్చిందో.. విద్యా విధానంలో కూడా అంతే వేగంగా మార్పులు వచ్చాయి.. ప్రస్తుతం చాలా పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు లేవు.. చాక్‌పీస్‌లు లేవు.. అంతా మారిపోయింది.. ఇప్పుడంతా డిజిటల్ యుగమే.. ఇప్పుడు తరగతిలోకి వెళ్లామంటే.. ఒక చిన్న ప్రొజెక్టర్.. దానికి ఎదురుగా బోర్డులాంటి ఒక తెర.. ప్రొజెక్టర్ ఆన్ చేస్తే చాలు పాఠాలు వస్తాయి.. ఇంటర్నెట్ సహాయంతో మాస్టార్లు చెబుతుంటే ఎన్నో కొత్త కొత్త విషయాలను విద్యార్థులు కూలంకషంగా నేర్చుకుంటున్నారు.. డిజిటల్ చదువులు అభ్యసిస్తున్నారు.. కాలంతో పాటు వేగంగా పరుగులు పెడుతున్నారు.. నేడు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మారిన విద్యా విధానంపై ప్రత్యేక కథనం.


మన మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ అజాద్





రాజమహేంద్రవరం అర్బన్/తొండంగి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు టీచర్లు బ్లాక్ బోర్డుపై పాఠాలను చెప్పేవారు. టెక్స్ బుక్కులోని పాఠాన్ని అంశాలవారీగా తెల్లని చాక్‌పీసుతో నల్లని బోర్డుపై రాస్తూ విద్యార్థులకు వివరించేవారు. ఇదంతా ఒకప్పటి మాట. కాలం మారింది. తరగతి గదుల్లో బ్లాక్‌బోర్డు చదువులకు కాలం చెల్లింది. మారిన కాలానికి అనుగుణంగా విద్యాబోధనలోను సమూల మార్పులు వచ్చాయి.సంప్రదాయ విద్యాబోధనకు స్వస్తిపలికి, డిజిటల్ విప్లవం వైపు బోధనా విధానం ముందుకెళుతోంది. నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పాఠశాలల్లో విద్యా విధానంపై ప్రత్యేక కథనం..

చదువులో డిజిటల్ విప్లవం

- సరికొత్తగా విద్యావిధానం
- బ్లాక్‌బోర్డుల్లేవ్.. చాక్‌పీసుల్లేవ్
- ప్రస్తుతం ఐఎఫ్‌పీల పాఠాలు
- మారిన విద్యాబోధన
- పరిమితంగా గ్రీన్‌బోర్డుల విధానం
- నాడు బోర్డుపై బొమ్మలకే పరిమితం
- నేడు అన్నీ కళ్ల ముందు ప్రత్యక్షం
- చూస్తున్నారు..నేర్చుకుంటున్నారు
- విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి
- సమయం ఆదా,అంశాలపై స్పష్టత
- కాలంతో మారుతున్న చదువు
- స్మార్ట్‌గా తరగతి గదులు

సంపద కంటే విద్య గొప్పది

నేడు జాతీయ విద్యా దినోత్సవం

కాకినాడ రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మనదేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి మౌలానా అబుల్ కలాం అజాద్. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. నవంబరు 11న ప్రతి ఏటా ఆయన జయంతి సందర్భంగా మనదేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.భారతదేశం స్వాతంత్ర్యం పొందిన వెంటనే దేశంలోని పాఠశాల విద్యావిధానంలో మరో పెద్ద మార్పు కనిపించింది.కొత్తగా ఏర్పాటైన రిపబ్లిక్ ఆఫ్ ఇండియా 6 నుంచి 14 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ ఉచిత పాఠశాల విద్య అందించాలనే లక్ష్యంతో ఉంది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 45లో నిర్దేశిక విధానంగా ఉన్న వాస్తవం నుంచి చూడవచ్చు.

బోధనా పద్ధతులు రెండు రకాలు

1.ఉపాధ్యాయ కేంద్రీకృత ఉపగమం
మొదటి దానిలో ఉపన్యాస పద్ధతి, ప్రదర్శనా పద్ధతి ఉంటాయి.
2.విద్యార్థి కేంద్రీకృత ఉపగమం.
రెండో దానిలో క్రీడా పద్ధతులు, డాల్టన్ పద్ధతి, ప్రాజెక్టు పద్ధతి. విద్యార్థి కేంద్రీకృత ఉపగమంలో శాస్త్రీయ పద్ధతి, ఆగమన, నిగమన, సంశ్లేషణ, విశ్లేషణ, ప్రయోగశాల, సమస్యా పరిష్కార, అన్వేషణ పద్ధతులున్నాయి.

సమయం ఆదా

గతంలో ఒక అంశాన్ని వివరించేందుకు ఉపాధ్యాయులు తయారు చేసుకున్న బోధనోపకరణాలు, పాఠశాలలో చిరిగిన మేప్, విరిగిన గ్లోబు మాత్రమే అందుబాటులో ఉండేవి. వీటి ద్వారా అంత స్పష్టత, కచ్చితత్వం లేకపోవడం వల్ల ఒకపట్టాన అర్థం కాక సామాన్య విద్యార్థులు అవస్థలు పడేవారు. నేడు అదే అంశానికి సంబంధించిన దృశ్యాన్ని ప్రదర్శించడంతో సులభంగా అర్థం చేసుకునే వీలు కలుగుతోంది. దీనివల్ల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సమయం ఆదా అవుతోంది. ఇతర ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఆసక్తి కలిగించే విధంగా భిన్నమైన రీతిలో బోధన సాగించినా దాన్ని ఐఎఫ్‌పీల ద్వారా నెట్ వినియోగించి వారితో ముఖాముఖి పాల్గొనే అవకాశం విద్యార్థులకు కలుగుతోంది. ప్రపంచీకరణకు అనుగుణంగా విద్యార్థి విశ్వ మానవుడిగా రూపుదిద్దుకోవడానికి విద్యావ్యవస్థలో డిజిటలైజేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది.

విద్యా విధానంలో మార్పులను స్వాగతిస్తాం..


మార్పులు ఏం వచ్చినా స్వాగతిస్తాం. విద్యారంగానికి ఉపయోగకరంగా ఉండాలి.. మారుతున్న కాలంతో విద్యా విధానం లోనూ మార్పులు వచ్చాయి. టీచర్లు ఆ పద్ధతిని అనుసరిస్తున్నారు. చాలా పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధనకు మెరుగులద్దారు. విద్యార్థి మైండ్ సెట్‌కు అనుగుణంగా బోధన జరిగితేనే ప్రయోజనం కలుగుతుంది. ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా బోధించే పరిస్థితి తరగతి గదిలో ఉండాలి.బోధనేతర పనులు అనేకం టీచర్లకు అప్పగిస్తూ బోధన జరిగిపోవాలంటే సాధ్యం కాదు. తరగతిలో విద్యార్థికి అనుకూలమైన వాతావరణం ఉండాలి. టీచర్లు సంసిద్ధం చేయాలి.

-ఎ.షరీఫ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ఏమిటీ ఐఎఫ్‌పీ పానల్స్..


పాఠశాలల్లో బ్లాక్‌బోర్డు స్థానంలో ఆడియో, వీడియో, టీవీల్లో బోధన జరిగేది. ఇప్పుడు మరింత అడ్వాన్సు టెక్నాలజీ తరగతి గదుల్లోకి ప్రవేశించింది. ఒకప్పుడు కన్నాలు పడిన నల్లబల్లపై పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు, నేడు తరగతిలో ఐఎఫ్‌పీల ద్వారా దృశ్య, శ్రవణ మాధ్యమంలో అంశాలు నేర్చుకుంటున్నారు. గ్రీన్‌బోర్డు, ఫ్లాట్ పానల్స్, ఐఎఫ్‌పీ(ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్) విధానంతో స్మార్టు టీవీలు రావడంతో తరగతి గదుల్లో బోధనలో తీరుతెన్నులే మారిపోతున్నాయి. సోషల్ మీడియాలో ఉండే ఫీచర్లన్నీ ఇందులో ఉంటాయి.ఈ విధానంలో ఉపాధ్యాయుడు డైరెక్ట్‌గా ఇంటర్నెట్ నుంచి మరింత కంటెంట్‌ను తీసుకొచ్చి పిల్లలకు విపులంగా బోధించే వెసులుబాటు ఉంటుంది. ఈ విధానంలో ఉపాధ్యాయుడు టెక్స్ట్‌బుక్‌లోని కంటెంట్‌కు అదనంగా విస్తృతమైన సమాచారాన్ని విద్యార్థికి అందించే వీలుంటుంది. ఐఎఫ్‌పీ ఫ్లాట్ పానల్స్ విధానంలో వాట్సాప్, గూగుల్‌తోపాటు యూట్యూబ్ కూడా ఉంటుంది.రాష్ట్రంలో దాదాపు అన్ని హైస్కూళ్లలో ఈ ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ఎలిమెంటరీ స్కూళ్లలో అక్కడక్కడా తప్ప చాక్‌పీసు, బ్లాక్‌బోర్డు విద్యాబోధన లేదు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్ రాకతో బోధన రూపురేఖలే మారిపోయాయి. ఈ విధానంలో బోధన పిల్లలకు మరింత అడ్వాంటేజ్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఐఎఫ్‌టీ కంటే ముందు గ్రీన్‌బోర్డులు, ఫ్లాట్‌ఛానల్స్ అందుబాటులోకి వచ్చినా వాటి ద్వారా బోధన పరిమితుల పరిధిలోనే జరిగేది. గ్రీన్‌బోర్డు ఒక్కోసారి ఫ్లాట్‌పానల్‌గాను, స్క్రీన్‌గాను ఉపయోగించేకునే వీలుంటుంది. ఐఎఫ్‌పీ పానల్స్‌తో బోధన అడ్వాన్స్‌గా మారింది.

ఇసుక పలక నుంచి.. ఈ-పలక



చింతూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కాలం మారుతోంది. మారుతున్న కాలానుగుణంగా జీవన విధానాలు మారుతున్నాయి. ఇసుక పలక నుంచి ఈ-పలక వరకు మార్పులొచ్చాయి. పూర్వం ఇసుకను పాఠశాల ప్రాంగణంలో నేలపై చతురస్రాకారంగా పరిచి దానిపై అక్షరాలను దిద్దించేవారని పెద్దలు చెబుతుండేవారు.కాలక్రమంలో చెక్క ఫ్రేంతో కూడిన రాతి పలకలు, బలపాలు వచ్చాయి.ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న పల్లెల్లో సైతం డిజిటల్ బోధన జరుగుతోంది.కాసింత ఆర్థిక స్తోమత కలిగి ఉన్న ఇళ్లల్లో ఈ-పలకలు పిల్లల చేతిలో కనిపిస్తున్నాయి. విద్యార్థులకు తేలిగ్గా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధనా విధానాన్ని అనుసరిస్తున్నారు.మన్యంలో ఆదివాసీ చిన్నారులకు అర్థమయ్యే రీతిలో ప్రభుత్వం కోయభారతి పేరిట పాఠ్యపుస్తకాలు ముద్రించి బోధన చేపట్టింది.ఈ ఏడాది చింతూరు డివిజన్‌లో 15 పాఠశాలల్లో ఈ తరహా బోధన సాగుతోంది.ప్రభుత్వం ఆదివాసీ యువతనే ఉపాధ్యాయులుగా నియమించి వారికి నెలకు రూ.5 వేలు వంతున గౌరవ వేతనం చెల్లిస్తోంది.ఈ క్రమంలో ఒకటి నుంచి మూడో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో కోయ భారతిని బోధిస్తున్నారు.రానున్న కాలంలో పాఠశాలల సంఖ్య మరింతగా పెరగనుంది. తెలంగాణలో ఈ ఏడాది ఈ తరహా బోధనకు 219 పాఠశాలలు ఎంపిక చేశారు.

సబ్బుబిళ్లపై అబుల్ కలామ్ అజాద్


సబ్బు బిళ్లపై చెక్కిన అబుల్ కలామ్ అజాద్ చిత్రంతో గోవిందరాజులు

గొల్లప్రోలు రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సోప్ కార్వింగ్ ద్వారా సబ్బు బిళ్లపై డాక్టర్ మౌలానా అబుల్‌కలామ్ అజాద్ చిత్రాన్ని చెక్కి చిత్రించారు గొల్లప్రోలు మండలం చెందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులు. జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని అజాద్ చిత్రాన్ని చెక్కినట్లు గోవిందరాజులు తెలిపారు.విద్యార్థులకు అజాద్ గురించి,విద్యామంత్రిగా ఆయన చేసిన సేవలు గురించి వివరిస్తానని చెప్పారు.

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు..

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు..
- కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాలులో సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్
- అభ్యర్థితోపాటు ఐదుగురికి మాత్రమే అనుమతి
- నేడు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్న కాకినాడ జిల్లా కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం అవుతుంది. కాకినాడ కలెక్టరేట్ కోర్టుహాలులో ఈ మేరకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. కలెక్టరేట్ ప్రాంగణంలోకి మూడు కార్లకు అనుమతి ఇస్తారు. కోర్టు హాలులో నామినేషన్ సమర్పించేందుకు అభ్యర్థితోపాటు ఐదుగురికి మాత్రమే అనుమతి ఇస్తారు. అభ్యర్థులకు ఉండే సందేహాల నివృత్తికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశారు. సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ షాన్‌మోహన్ విడుదల చేస్తారు. నామినేషన్ల పరిశీలనకు ప్రత్యేక అధికారుల బృందాన్ని నియ మించారు. ఈనెల 18వ తేదీ వరకు నామి నేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 19న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఈనెల 21న నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది. డిసెంబరు 5న పోలింగ్, డిసెంబరు 9న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

మొత్తం ఓటర్లు 16,316 మంది

ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 16,316 మంది ఉన్నారు. మొత్తంగా 116 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

ఆరు జిల్లాల నుంచి కాకినాడకే కావాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఆరు జిల్లాల నుంచి కాకినాడ కలెక్టరేట్‌కు రావాలి. దీనిలో కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఉన్నాయి.

ఎమ్మెల్సీ మృతి చెందడంతో ఉప ఎన్నిక

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన పీడీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ గతేడాది డిసెంబరు 15న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఈ ఉపఎన్నిక జరుగుతుంది. 2021లో జరిగిన ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పీడీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా షేక్ సాబ్జీ ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన పదవీకాలం 2027, మార్చి 29వతేదీ వరకు ఉంది. రోడ్డుప్రమాదంలో మృతి చెందడం వల్ల ఉపఎన్నిక అనివార్యమైంది.

సత్యదేవుడి గిరిప్రదక్షిణలో మార్పులు

- వేర్వేరుగా స్వామి, అమ్మవార్లు.. సత్యరథం ప్రదక్షిణలు
- 15న ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్లు.. మధ్యాహ్నం 2.30గంటలకు సత్యరథం
- గతంలో రెండూ ఒకేసారి • భక్తుల సత్యరథం కూడా గిరియాత్రకు ప్రచారం
- ఉదయం పాల్గొనేందుకే భక్తుల ఆసక్తి • ఎండవేడి, పౌర్ణమి ఉపవాసాలతో ఇబ్బంది
- 1.50 లక్షల మంది విచ్చేస్తారని అంచనా • భక్తుల కోసం 15 స్టాల్స్

అన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడు కొలువుదీరిన రత్న, సత్యగిరిల ప్రదక్షిణకు స్వామి సిద్ధమవుతున్నాడు. ప్రతిఏటా కార్తీకపౌర్ణమినాడు లక్షలాది మంది భక్తులతో సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మి అమ్మవార్లు పల్లకిలో ముందుకెళ్తుండగా మధ్యలో సత్యరథంతో భక్తులు సత్య, రత్నగిరుల చుట్టూ ప్రదక్షిణ చేసేందుకు పోటీపడేవారు. ఈనెల 15న కార్తీకపౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా ఈ ఏడాది అధికారులు తీసుకున్న నిర్ణయంతో భక్తుల్లో సందిగ్ధం, అయోమయం నెలకొన్నాయి. ఆలయ సంప్రదాయం ప్రకారం ఉదయం 8 గంటలకు పల్లకిలో స్వామి, అమ్మవార్లు, పండితులు తొలిపావంచా వద్ద బయలుదేరుతుండగా మధ్యాహ్నం 2.30 గంటలకు సత్యరథం బయలుదేరుతుందని, గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తులు సత్యరథం కూడా మధ్యాహ్నం పాల్గొనాలని దేవస్థానం ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించింది. భక్తులు మాత్రం అధికసంఖ్యలో ఉదయం స్వామి, అమ్మవార్ల పల్లకి వెంబడి గిరి ప్రదక్షిణ చేసేందుకు మాత్రమే ఆసక్తి చూపుతున్నారు. కార్తీక పౌర్ణమికి ఆడ, మగ తారతమ్యం లేకుండా అధిక సంఖ్యలో భక్తులు ఉపవాసాలు ఉండడం, మండుటెండలో ఉపవాసంతో కాళ్లకి చెప్పులు లేకుండా 5 గంటలు నడవాల్సి రావడం ఒక కారణం కాగా పౌర్ణమి పూజల సాయంత్రం తమ ఇళ్ల వద్ద పూజలు చేపట్టాల్సి ఉండడం మరో కారణంగా చెబుతున్నారు. దేవస్థానం అధికారులు మాత్రం ఉదయం, మధ్యాహ్నం భక్తులు పాల్గొన్నవారికి సంబంధించి సౌకర్యాలను ఉదయం నుంచే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 15 స్టాల్స్ ద్వారా దాతల సహకారం, దేవస్థానం నిధులతో మంచినీరు, మజ్జిగ, పండ్లు పంపిణీ చేపడుతున్నట్లు పీఆర్వో విభాగ అధికారులు పేర్కొన్నారు.

మార్పునకు కారణమిదే..

కార్తీకపౌర్ణమి సందర్భంగా చేపట్టే గిరిప్రదక్షిణలో భక్తులు పాల్గొనే సమయం మధ్యాహ్నానికి మార్చడానికి ప్రధాన కారణం స్వామిదర్శనానికి విచ్చేసే భక్తులతోపాటు గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తులతో కొండపై ఆలయమంతా నిండిపోయి పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని భావిస్తున్నారు. స్వామిదర్శనాలు, వ్రతాల కోసం పౌర్ణమి ముందు రోజు రాత్రికే లక్షలాది మంది రావడం, మరుసటిరోజు గిరిప్రదక్షిణ భక్తులతో కిక్కిరిసిపోవడంతో జాగ్రత్తల దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఒకానొక దశలో పశ్చిమ రాజగోపురం తలుపులు మూసివేయాల్సి రావడం, మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి సామాన్యులు ఇబ్బందిపడడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. స్వామివారి గిరిప్రదక్షిణ తేదీని కార్తీకపౌర్ణమి కాకుండా మరో తిథిని సూచించాలని ముందు అనుకున్నా దేవస్థానం పండితులు ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని మార్చకూడదని తెలపడంతో గిరిప్రదక్షిణ తిథి మార్పుపై వెనకడుగు వేశారు.


గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తజన సమూహం (ఫైల్‌ఫొటో)

భక్తులకు ఇబ్బంది కలగకూడదనే ఈ నిర్ణయం

ఈవో రామచంద్రమోహన్



అన్నవరం సత్యదేవుడి ఆలయంలో కార్తీకపౌర్ణమికి గిరిప్రదక్షిణ భక్తులతో 2లక్షల మంది విచ్చేస్తుంటారు. ఆలయ ఆచార సంప్రదాయాలు కొనసాగించేందుకు ఉదయం 8 గంటలకు సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లు పల్లకిలో సత్య రత్నగిరి చుట్టూ తిరుగుతారు. మధ్యాహ్నానికి రత్నగిరి కొండ వ్రతాలు చేసుకునే భక్తులు తిరుగు ప్రయాణంతో కొంత ఖాళీ అవుతుంది. ఆ సమయంలో గిరిప్రదక్షిణ భక్తుల చేరికతో వారి ఇబ్బందులు తొలగుతాయి. దేవస్థానం తరపున ఏర్పాట్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగుతాయి. భక్తుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం.


ఒకవైపు కొట్టుకుపోయిన కాజ్‌వే

కాజ్‌వే ఏదీ

- ప్రమాదకరంగా ప్రయాణం
- 20 గ్రామాల ప్రజలకు ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు

రాజవొమ్మంగి నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెల్లిమెట్ల కాలనీ-నెల్లిమెట్ల గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు మధ్యలో ఉన్న కాజ్‌వే గతంలో వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో సుమారు 20 గ్రామాల ప్రజలు ప్రమాదకర రీతిలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు అధికంగా కాజ్‌వే వద్దకు రావడంతో ఒకవైపు కొట్టుకుపోయి పక్కన చిన్న దారే మిగిలివుంది. సుమారు 20 గ్రామాల ప్రజలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రమాదభరితంగా ప్రయాణాలు చేయడంతో నిత్యం పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇళ్ల నిర్మాణ సామగ్రి తెచ్చేందుకు భారీ వాహనాలు ఈ దారిలో వెళ్లేందుకు అవకాశం లేదు. దీంతో మినీ వ్యాన్‌లకు అధిక మొత్తంలో సొమ్ములు చెల్లించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. కాజ్‌వే కొట్టుకుపోవడంతో ఏలేశ్వరం-తాళ్లపాలెం సర్వీసును ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. వరదల సమయంలో ప్రమాదాలు జరగకుండా చూసేందుకు మాత్రమే అధికారులు కాజ్‌వేకు ఇరువైపులా పహారా ఉంటున్నారు. వరదల అనంతరం ఏ ప్రమాదం జరిగిన వారికి పట్టదా అని దండకారణ్య విమోచన సమితి సౌత్ రీజియన్ ప్రెసిడెంట్, రంపచోడవరం ఆదివాసి జేఏసీ ఛైర్మన్ వంతు బాలకృష్ణ ప్రశ్నించారు. అత్యవసర సమయంలో మండల కేంద్రమైన రాజవొమ్మంగి వచ్చేందుకు కూడా ప్రమాదకరంగా ప్రయాణాలు చేయల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి కాజ్‌వేకి తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని, పాలకులు శాశ్వత పరిష్కారం చూపాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు.

కోట సత్తెమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు


నిడదవోలు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తిమ్మరాజుపాలెంలోనున్న కోటసత్తెమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి పూజలు జరిపారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూప హారతి, నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుం కుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి క్షీర, మహా నివేదన చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి మొత్తం రూ.90,464 ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి వి.హరి సూర్య ప్రకాష్ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అండ్ ఛైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

శరవేగంగా 'సాగరమాల'!

- సామర్లకోటలో చకచకగా జాతీయ రహదారి పనులు
- 10 కిలోమీటర్ల పొడవున హైవే ఫోర్‌లైన్లు విస్తరణ

సామర్లకోట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట-కాకినాడ మధ్య 'సాగరమాల' ప్రాజెక్టులో భాగంగా జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సామర్లకోట ఏడీబీ రోడ్డు రాక్ సిరామిక్ సమీపం నుంచి ఎఫ్‌సీఐ గోదాముల వెనుక నుంచి చక్కెర కర్మాగార యార్డు, భీమేశ్వరాలయం వెనక నుంచి ఉండూరు సమీపాన తిరిగి ఏడీబీ రోడ్డుకు అనుసంధానం చేస్తూ పనులు చకచకా నిర్వహిస్తున్నారు. చక్కెర కర్మాగార యార్డు నుంచి గోదావరి కాలువపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతెన పనుల్లో భాగంగా ఆర్‌సీసీ గడ్డర్లను వంతెన స్తంభాలపై చేర్చే అతిక్లిష్టమైన పనులను ఆదివారం నిర్వహించారు. కెనాల్ రోడ్డులో కొన్ని గంటలపాటు వాహనాల రాకపోకలను నిలిపివేసి వంతెనకు ఇరువైపులా ఒక్కొక్కటి 150 టన్నుల సామర్థ్యంతో రెండు భారీ క్రేన్‌లతో ఆర్‌సీసీ గడ్డర్లను ఏర్పాటు చేశారు. రూ.230కోట్లతో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో సాగరమాల రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తు న్నారు. 10కిలోమీటర్ల పొడవుగల ఈ జాతీయ రహదారి ఫోర్‌లైన్లు రోడ్డుగా విస్తరించనుంది. సామర్లకోట పట్టణ శివారున రైలు పట్టాలు దాటుతూ, చక్కెర కర్మాగార యార్డు మీదుగా కెనాల్‌రోడ్డు, గోదావరి కాలువలను దాటేందుకు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. భీమేశ్వరాలయం వెనకనుంచి వ్యవసాయ పరిశోధనా కేంద్రం నుంచి ఏలేరు కాలువ, గోదావరి కాలువ, వీకే రాయపురం పంట కాలువలు కాకినాడ రైల్వేట్రాక్‌ను దాటేందుకు మరో మూడు కిలోమీటర్ల ఫ్లైఓవర్ వంతెనను నిర్మిస్తున్నారు. ఇప్పటికే వంతెనల నిర్మాణ పనులు 50శాతం పైబడి పూర్తి చేయగా అదే రీతిలో రోడ్డు నిర్మాణ పనులు సైతం నిర్వహిస్తున్నారు.


భారీ క్రేన్‌లతో ఆర్‌సీసీ గడ్డర్లను వంతెన పైకి చేరుస్తున్న దృశ్యం


పొల్లూరు జలపాతాన్ని సందర్శిస్తున్న మూర్తి

ఏజెన్సీలో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ సుడిగాలి పర్యటన

మోతుగూడెం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ బీఎన్ఎస్ మూర్తి ఆదివారం ఏజెన్సీలో సుడిగాలి పర్యటన చేశారు. ఫారెస్ట్ ఆఫీస్‌ను సందర్శించి ఫైల్స్ తనిఖీ చేశారు. అనంతరం పొల్లూరు వాటర్ ఫాల్స్‌కి వెళ్లి అక్కడి సమస్యలను డీఎఫ్‌వో బబితను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ జలపాతాల వద్ద మరణాలను అరికట్టేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. జలపాతం వద్ద ఆఫ్ గ్రిల్స్ పనులు పూర్తి చేయాలని, అప్పటి వరకు పర్యాటకులను అనుమతించరాదన్నారు. లక్కవరం రేంజర్ నానాజీ, డీఆర్‌వో భానుప్రకాష్, ఎఫ్ఎస్‌వో మోహన్, ఎఫ్‌బీవో వెంకటేష్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


పాపికొండలు వెళ్లేందుకు సిద్ధమైన బోట్లు

పాపికొండలుకు పోటెత్తిన పర్యాటకులు

దేవీపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ఆదివారం సెలవు దినం కావడంతో పాపికొండలు విహార యాత్రకు పర్యాటకులు పోటెత్తారు. ఉభయ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుంచి అనేక మంది వచ్చారు. మండలంలోని పోశమ్మగండి బోటు పాయింట్ నుంచి గోదావరి పరీవాహక ప్రాంతాల మీదుగా సుమారు ఏడు బోట్లలో 400 మంది పాపికొండలు సందర్శనకు వెళ్లారు. పేరంటాలపల్లిలో ఉన్న శివుడిని దర్శించుకుని సందడి చేశారు.

ప్రతిభాన్వేషణ

- కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలకు వేళాయె
- పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు
- ఈ నెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలి
- విజేతలకు నగదు బహుమతులు
- 8, 9, 10 విద్యార్థులకు మంచి అవకాశం

రాయవరం/అమలాపురం రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభతో పాటు సృజనాత్మకతను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు కౌశల్ సైన్స్ క్విజ్‌తో పాటు పోస్టర్-2024 పేరుతో భారతీయ విజ్ఞాన మండలి (బీవీఎం), ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (అప్‌కాస్ట్) సంయుక్తంగా నిర్వహించే పోటీలకు ఇటీవల ప్రకటన విడుదలైంది. ఏపీలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు మూడు దశల్లో పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విజేతలైన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రం, నగదు బహుమతులు అందజేయనున్నారు. ఆయా పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. బీవీఎంఏపీ.ఆర్‌జీ వైబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు నవంబరు 15 వరకు అవకాశం ఉంది.



పరీక్ష నిర్వహణ ఇలా...

పాఠశాల స్థాయిలో స్క్రీనింగ్ పరీక్ష (ఆన్‌లైన్‌లో) నవంబరు 20, 21, 21 తేదీల్లో, జిల్లా స్థాయిలో డిసెంబరు 6న, రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 29, 30 తేదీల్లో నిర్వహిస్తారు.

జిల్లా స్థాయిలో ఎంపిక ఇలా: పాఠశాల స్థాయిలో జరిగే స్క్రీనింగ్ పరీక్షలో మొదటి 20 స్థానాల్లో నిలిచిన 8, 9, 10 తరగతి విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. అందులో మొదటి రెండు స్థానాలు పొందిన వారికి రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 30న విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ వద్ద నిర్వహిస్తారు.

ఏ పోటీ ఎలా:

పోస్టర్-1 (8వ తరగతి విద్యార్థులు ఇద్దరు మాత్రమే) జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు పోస్టర్ తయారుచేసి రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించాలి.

టాపిక్: రీ సైక్లింగ్ ఆఫ్ వేస్ట్ మెటీరియల్ (లేదా) బయోడైవర్సిటీ అండ్ సాయిల్ హెల్త్.

పోస్టర్-2: విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయ కృషి (9వ తరగతి విద్యార్థులు ఇద్దరు మాత్రమే) జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు పోస్టర్ తయారు చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శించాలి.

టాపిక్: సర్ సీవీ రామన్ లవ్ అండ్ కాంట్రిబ్యూషన్స్ (లేదా) ఇండియన్ సైంటిఫిక్ అచీవ్‌మెంట్స్.


రాయవరం మండలం వెదురుపాక హైస్కూల్‌లో కౌశల్ సైన్స్ పోటీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థులు

లఘు చిత్రం:

10వ తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులు మాత్రమే అర్హులు. పాఠశాల, జిల్లా స్థాయిల్లో పరీక్షలకు సిలబస్ (10వ తరగతి గణితం, విజ్ఞాన శాస్త్రం, సాంఘిక శాస్త్రం (బయోగ్రఫీ అండ్ భారత్‌దర్శన్), విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయుల కృషి.

రాష్ట్ర స్థాయి పోటీల్లో: రెండు నిమిషాల వైజ్ఞానిక లఘు చిత్రాన్ని రూపొందించాలి. సులభ సూత్రాలను ఉపయోగించి రూట్2 విలువ కనుగొనుట (లేదా) ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తల పరిశోధనల (17వ శతాబ్దానికి పూర్వం)పై రీల్స్ తయారు చేయాల్సి ఉంటుంది.

విజేతలకు నగదు బహుమతులు

జిల్లా స్థాయిలో విజేతలకు రూ.4,500 ప్రథమ, రూ.3వేలు ద్వితీయ బహుమతులుగా అందజేస్తారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ విజేతకు రూ.15వేలు, ద్వితీయ విజేతకు రూ.12వేలు, తృతీయ విజేతకు రూ.9వేలు, రూ.6వేలు చొప్పున ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో జిల్లా స్థాయి విజేతలకు రూ.1500, రూ.వెయ్యి, రాష్ట్ర స్థాయిలో రూ.5వేలు ప్రథమ, రూ.5వేలు ద్వితీయ, రూ.2వేలు తృతీయ బహుమతుల తో పాటు రూ.1,500 చొప్పున ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు. వైజ్ఞానిక లఘు చిత్రాలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో రూ.1,500, రూ.వెయ్యి, రాష్ట్ర స్థాయిలో రూ.5వేలు ప్రథమ,రూ.3వేలు ద్వితీయ, రూ.2వేలు తృతీయ బహుమతులతో పాటు రూ.1.500 చొప్పున ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విజేతలకు గవర్నర్ బహుమతులు అందజేస్తారు.

జిల్లా స్థాయి వరకు ఆన్‌లైన్‌లోనే పరీక్షలు

టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి, కౌశల్ రాష్ట్ర అకడమిక్ కో-ఆర్డినేటర్, అమలాపురం



పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కౌశల్-2024 పోటీలు ఆన్‌లైన్‌లోనే జరుగుతాయి. విద్యార్థులు ఈ నెల 15వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయించుకోవాలి. మరిన్ని వివరాలకు 8142035942, 9491943814 నెంబర్లను సంప్రదించాలి.

మేథస్సును వెలికితీసేందుకే...

వై.సూర్యనారాయణ, ఎంఈవో-2, రాయవరం



విద్యార్థుల మేధస్సును, సామర్థ్యాలను వెలికి తీసేందుకు కౌశల్ పోటీలు ఉపయోగపడతాయి. ఇందులో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించాము.

సద్వినియోగం చేసుకోవాలి

సాయన్న, పీఎస్ టీచర్, రాయవరం హైస్కూలు



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కౌశల్ పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయి. ఈ ఏడాది జరిగే పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.


సత్యదేవుని దర్శనానికి బారులు తీరిన భక్తులు

నమో సత్యదేవా

- రత్నగిరికి పోటెత్తిన భక్తులు
- ఒక్కరోజు ఆదాయం రూ.70 లక్షలు

అన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుని సన్నిధిలో కార్తీక మాస రద్దీ క్రమేపీ పెరుగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పోటెత్తగా వివిధ విభాగాల ద్వారా ఒక్కరోజు సుమారు రూ.70లక్షలు ఆదాయం లభించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని తెల్లవారుజామున ఒంటి గంట నుంచి వ్రతాలు, రెండు గంటల నుంచి సర్వదర్శనాలను ప్రారంభించారు. ఉదయం అంతరాలయ దర్శనాలు నిలుపుదల చేసి శీఘ్ర దర్శనానికి అనుమతించారు. 6,352 జంటలు సత్యదేవుని వ్రతమాచరించాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో రామచంద్రమోహన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉచిత దర్శనానికి మూడు గంటలు, ప్రత్యేక దర్శనానికి రెండుగంటల సమయం భక్తులు వేచియుండాల్సి వచ్చింది.

ప్రతిఏటా కార్తీక పౌర్ణమి సాయంత్రం నిర్వహించే పంపా హారతులను నదిపై చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటివరకు పంపా హారతులను తీరం ఒడ్డు నుంచి ఇచ్చారు. ఇకపై రిజర్వాయర్లో నదీమతల్లికి స్వామివారి తెప్పోత్సవానికి వినియోగించే పంటుపై అర్చకస్వాములు హారతి ఇచ్చేలా మార్పులు చేశారు. సుమారు రెండు గంటల పాటు ఈ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరగనుంది. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యం, వైదిక కమిటీ సభ్యులు చామర్తి కన్నబాబు, ఇంజనీరింగ్ అధికారులు రామకృష్ణ, రాంబాబు, ఎలక్ట్రికల్ డీఈ సత్యనారాయణ పరిశీలించారు.

రత్నగిరికి ఇంటెలిజెన్స్ డీజీ ప్రకాష్ కుటుంబసభ్యులతో విచ్చేశారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సత్యదేవుని దర్శించి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.



హారతి ఇచ్చే పంటును పరిశీలిస్తున్న వైదిక కమిటీ సభ్యులు, అధికారులు, ఇంటెలిజెన్స్ డీజీకి వేదాశీర్వచనం ఇస్తున్న పండితులు



గంజాయి తరలిస్తున్న కారు, పట్టుకున్న వ్యక్తిని చెట్టుకు కట్టేసిన ఎటపాక గ్రామస్తులు

సినీ ఫక్కీలో...

- కారులో గంజాయితో పరారీకి యత్నం
- తప్పించుకునే యత్నంలో ఎటపాకలో వీధిలో మేకల గుంపుని ఢీకొట్టిన కారు
- అనుమానాస్పదంగా ఉండడంతో వెంబడించి పట్టుకున్న ఎటపాక గ్రామస్తులు
- నిందితుడిని పట్టుకుని చెట్టుకు కట్టేసిన వైనం
- 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎటపాక పోలీసులు

ఎటపాక, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కారులో గంజాయి తరలిస్తూ వాహన తనిఖీల్లో పోలీసులను తప్పించుకునే యత్నంలో పరారవుతుండగా గ్రామస్తులు వెంబడించడంతో ఎట్టకేలకు దొరికిపోయాడు నిందితుడు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. బొజ్జిగుప్ప నుంచి ఎటపాక మీదుగా భద్రాచలం వైపు వస్తున్న కారును పోలీసులు ఆపే ప్రయత్నం చేశారు. కారును ఆపకుండా వేగంగా వెళ్లిపోవడంతో పోలీసులు అనుమానంతో వెంబడించారు. దాంతో గంజాయి స్మగ్లర్లు తప్పించుకునే యత్నంలో కారును ఎటపాకలోని గొల్ల బజారు వీధిలోకి తిప్పారు. ఆ సమయంలో రహదారిపై మేకల గుంపును, ఆ తర్వాత పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. మేకల కాళ్లు విరగడంతో కాపరి కారుపై రాళ్లు విసిరాడు. అనంతరం కేకలు వేయడం, కారు అనుమానాస్పదంగా ఉండడంతో గ్రామస్తులు ఆ కారు వెంటపడ్డారు. ఎటపాక నుంచి మేడువాయి మార్గంలో వెళ్లే ప్రయత్నం చేసి చివరకు రహదారి సౌకర్యం లేక కారు ఆగిపోవడంతో గ్రామస్తులు పట్టుకున్నారు. ఇద్దరిలో ఒకరు పరారు కాగా మరొక వ్యక్తిని గ్రామస్తులు పట్టుకుని చెట్టుకు కట్టేశారు. దాంతో పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని, నిందితుడితో పాటు కారుని స్వాధీనం చేసుకున్నారు. అందులో 100 కిలోల గంజాయి మూటల్లో వున్నట్టు సమాచారం. కాగా పారిపోయిన నిందితుడిని కూడా తర్వాత పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. గంజాయి రవాణాలో సూత్రధారుల పాత్రపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.


వ్యాన్, గంజాయిని స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్న వ్యక్తులతో మోతుగూడెం పోలీసులు

గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్టు

మోతుగూడెం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం ఎస్ఐ శివనారాయణకు వచ్చిన సమాచారంతో వాహనాలను తనిఖీ చేస్తుండగా గంజాయి దొరికింది. ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి పెద్దపాకలు గ్రామం నుంచి మహారాష్ట్ర తరలిస్తున్న నాసిక్‌కు చెందిన శుభం దాల్వి, రోహన్‌లను మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద 160 కిలోల గంజాయితో పట్టుకున్నారు. దాని విలువ రూ.8 లక్షలు ఉంటుంది. నిందితుల వద్ద నుంచి ఒక ఐషర్‌వ్యాన్, రెండు మొబైళ్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తనిఖీల్లో ఏఎస్ఐ రాజేశ్వరరావు, హెచ్‌సీ పురుషోత్తం, పీసీ ఈశ్వరరావు, ఏఆర్ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు దారి మళ్లింపు

సామర్లకోట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూజివీడు-వట్లూరు ట్రాక్‌లో ట్రాఫిక్ నిర్వహణ పనులు జరుగుతున్న సందర్భంగా విజయవాడ, విశాఖపట్నం మార్గాల్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించినట్టు విజయవాడ రైల్వే పీఆర్వో నస్రత్ ఎం.మండ్రూప్‌కర్ ఉత్తర్వులు జారీ చేశారు. సామర్లకోట రైల్వే ఉన్నతాధికారి అందించిన సమాచారం ప్రకారం దారి మళ్లించిన రైళ్లు ఇవే...

ధనబాద్-అలపూజ (13351) బొకారో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,12 తేదీల్లో నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

విశాఖపట్నం-విజయవాడ (08567) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

హటియా-ఎర్నాకుళం (22837) ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11న నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

హటియా-ఎస్ఎమ్వీ బెంగళూరు (12835) ఎక్స్‌ప్రెస్ ఈనెల 12న నిడదవోలు, భీమవరం, గుడివాడ మీదుగా విజయవాడ చేరుతుంది.

బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేత 'చిత్తూరు'

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజులు జరిగిన 68వ అంతర్ జిల్లాల అండర్-17 బాలుర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్స్‌లో చిత్తూరు జిల్లా టీమ్ విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. కృష్ణా జిల్లా టీమ్ రన్నర్‌గా నిలిచింది. 3వ స్థానంలో శ్రీకాకుళం జిల్లా టీమ్, 4వ స్థానంలో విజయనగరం జిల్లా టీమ్ నిలిచాయి. ముగింపు సభలో డీఈవో మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ ఉందని, క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. సీసీసీ చానల్ ఎండీ పంతం కొండలరావు మాట్లాడారు. డీవైఈవో ఈవీబీఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డీఐ దిలీప్‌కుమార్, బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ రాష్ట్ర పరిశీలకుడు తంబి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి స్వామి, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఏవీడీ ప్రసాదరావు, దివంగత క్రీడాకారుడు ఎంవీవీబీ నాగేశ్వరరావు సతీమణి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


విజేతగా నిలిచిన చిత్తూరు జట్టు సభ్యులకు ట్రోఫీ అందిజేస్తున్న డీఎస్ఈవో వాసుదేవరావు

పిఠాపురం పాదగయలో అపచారం

- హోమ గుండంలో రశీదులు, టిక్కెట్లు పుస్తకాలు
- విచారణకు కమిటీ నియమిస్తూ ఈవో ఆదేశాలు

పిఠాపురం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఆదివారం మరో అపచారం వెలుగులోకి వచ్చింది. హోమ గుండంలో హోమ ద్రవ్యాలకు బదులు సిబ్బంది రశీదు, టిక్కెట్ల పుస్తకాలు వేయడం కలకలం సృష్టించింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో విచారణకు కమిటీ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పాదగయలోని కుక్కుటేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు హోమాలు చేయించుకుంటారు. ఆదివారం ఇదే విధంగా పలువురు భక్తులకు హోమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రంగా భావించే హోమగుండంలో పూజా ద్రవ్యాలు, హోమ ద్రవ్యాలే వేయాల్సి ఉండగా దేవస్థానానికి చెందిన రశీదు పుస్తకాలు, టిక్కెట్ బుక్స్ తెచ్చి వేశారు. వీటిని హోమ గుండంలో వేసి దహనం చేస్తున్న సమయంలో కొందరు భక్తులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి వైరల్‌గా మారడంతో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకుంటే సోమవారం పాదగయ వద్ద ధర్నా నిర్వహిస్తామని బజరంగ దళ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


హోమ గుండంలో వేసిన రశీదు, టిక్కెట్ల పుస్తకాలు

హోమ గుండంలో టిక్కెట్ పుస్తకాలు వేసి దహనం చేసిన విషయంపై విచారణ జరిపేందుకు కమిటీని నియమిస్తూ పాదగయ ఈవో, సహాయ కమిషనరు కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. టిక్కెట్ పుస్తకాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి, వాటిని హోమ గుండం వద్దకు తీసుకువెళ్లి ఎవరి ఆదేశాల మేరకు దహనం చేశారు, సోషల్ మీడియాకు చేరిన విధానంపై సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించి 48గంటల్లోగా నివేదిక ఇవ్వాలని కమిటీకి సూచించారు. కమిటీలో ఆలయ సూపరింటెండెంట్ వీరభద్రరావు, జూనియర్ అసిస్టెంట్లు సత్తిరాజు, ప్రసాద్‌లను సభ్యులుగా నియమించారు. వీరి నివేదిక ఆధారంగా శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఈవో స్పష్టం చేశారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

కాకినాడ సిటీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా, కోనసీమ జిల్లాల అగ్రిగోల్డ్ బాధితుల జనరల్ బాడీ సమావేశం కాకినాడ వెంకటరత్నపురంలో ఆదివారం జరిగింది. దీనికి సంఘ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఈపు నాయుడు, తిరుపతిరావు, చంద్రశేఖర్, అలపాటి శ్రీనివాస్, కె.బోడకొండ చర్చించారు. అక్టోబరు 28న కూటమి ప్రభుత్వం విజయవాడలో ఇచ్చిన హామీలను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి న్యాయం చేయాలని నాయకులు కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఆర్డీవో

ఉప్పలగుప్తం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అమలాపురం ఆర్డీవో కె.మాధవి ఆదివారం చల్లపల్లి, గోపవరం గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఓటర్ల జాబితాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలపై ఆరా తీశారు. తహసీల్దార్ వాసా దివాకర్ ఆమె ఉన్నారు.

విశ్వేశ్వరునికి భస్మాభిషేకం

అంబాజీపేట, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మాచవరం కోరివారిఅగ్రహారంలోఉన్న శ్రీభువనేశ్వరి సమేత విశ్వేశ్వరునికి ఆదివారం భస్మాభిషేకం(విభూది) జరిగింది. అర్చకులు ప్రవీణ్‌కుమార్, సుభద్రరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనారోగ్య దోష నివారణార్థం విశ్వేశ్వరస్వామికి సహ మృత్యుంజయ భస్మాభిషేకం నిర్వహించారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు



బాల్‌బ్యాడ్మింటన్ విజేత యానాం జట్టుతో అతిథులు

యానాం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): యానాంలో రెండురోజులుగా జరుగుతున్న పుదుచ్చేరి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు ముగిసాయి. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో పోటీలు నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ స్టేడియంలో ప్రాంతీయ విద్యాశాఖాధికారి అధ్యక్షతన జరిగిన క్రీడాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేకప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి హాజరయ్యారు. పుదుచ్చేరి, కారైకాల్, మహే, యానానికి సంబంధించిన ఎనిమిది జోన్ల క్రీడాకారులు పాల్గొన్నారు. బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ పోటీలను మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. విజేతలకు బహుమతులను అతిథులు అందజేశారు. పోటీలను ఆర్గనైజింగ్ సెక్రటరీ వీవీఎస్ ప్రకాష్, వి.సాన్యసిరావు, చింతా వెంకన్న, స్వామి పర్యవేక్షించారు. 500మంది క్రీడాకారులకు మల్లాడి కృష్ణారావు రెండు రోజులు మధ్యాహ్నం భోజనం ఏర్పాటుచేశారు. తొలిరోజు జరిగిన వివిధ పోటీల్లో ఖోఖో అండర్-17బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు జోన్2, జోన్4, జోన్3 (పుదుచ్చేరి) నిలిచాయి. బాల్‌బ్యాడ్మింటన్‌లో జోన్8(యానాం), జోన్3, జోన్1 నిలిచారు. బాస్కెట్‌బాల్‌లో జోన్2, జోన్8(యానాం), జోన్1(పుదుచ్చేరి), షటిల్ బ్యాడ్మింటన్ అండర్-14లో జోన్1, జోన్4, జోన్8(యానాం), బాలికల విభాగంలో జోన్1,జోన్6(కారైకాల్), జోన్-2 నిలిచారు. అండర్-17 బాలుర విభాగంలో జోన్1, జోన్2, జోన్6(కారైకాల్), అండర్-19 బాలురలో జోన్2, జోన్5 (కారైకాల్), జోన్1, బాలికల విభాగంలో జోన్6(కారైకాల్), జోన్1(పుదుచ్చేరి), జోన్7(మాహే) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

ఐక్యత చాటుతున్న కార్తీక వనసమారాధనలు


అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును సన్మానిస్తున్న ఉద్యోగులు

అమలాపురం టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీక వనసమారాధనలు సంఘీయుల మధ్య ఐక్యమత్యాన్ని చాటుతున్నాయని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కొంకాపల్లి సత్తెమ్మతల్లి గుడి వద్ద ఏపీ బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ద్వితీయ కార్తీక వనసమారాధన ఆదివారం నిర్వహించారు. జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుబ్బల మురళీకృష్ణ, కర్రి సుబ్బరాజు ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనలో పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ఉద్యోగులు పాల్గొన్నారు. ఉసిరి వృక్షం వద్ద రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొంతు వీవీఎస్ఎన్ మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల వీరబ్రహ్మం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కా వీరవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మిలతో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడారు. ఉద్యోగులంతా సమష్టిగా ముందుకు సాగుతూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులతో పాటు ఉప విద్యాశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశంను సత్కరించారు. చిన్నారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఉద్యోగులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పావులూరి వెంకటేష్‌గోపాలం, ఉపాధ్యక్షులు సరిదే సత్యపల్లంరాజు, ముంగర వెంకట్రాజు, కారాడి వెంకటనరసింహరాజు, మహిళా గౌరవాధ్యక్షురాలు ఎస్.రాజరాజేశ్వరి, మహిళా అధ్యక్షురాలు రెడ్డి శిరీష, సహాయ కార్యదర్శి కడలి వెంకటేశ్వర్లు, కుడుపూడి బాలాజీ, దాసరి కృష్ణాజీ, కట్టా సత్యబాబ్, ముఖ్య సలహాదారు, చొల్లంగి సత్యసాయిబాబా పాల్గొన్నారు.

సూర్యబలిజ సంఘీయుల ఆధ్వర్యంలో..

సూర్యబలిజ సంఘీయుల ఆధ్వర్యంలో వాసర్ల గార్డెన్స్‌లో కార్తీకవనసమారాధన నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు బాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే ఆనందరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అతిథులుగా హాజరయ్యారు. సంఘీయులు ఉత్సాహంగా ఆటపాటలతో గడిపారు. పదో తరగతిలో 569మార్కులు సాధించిన యండమూరి కనక లక్ష్మీనాగప్రసన్న, ప్రభుత్వ ఉద్యోగం పొందిన గూడూరి అక్షయ ఫణీంద్రకుమార్‌లను సత్కరించారు. టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, వైసీపీ పట్టణశాఖ అధ్యక్షుడు సంసాని బులినాని, కౌన్సిలర్లు మట్టపర్తి నాగేంద్ర, గొవ్వాల రాజేష్, సుబ్బాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దిరెడ్డి సాయిపుల్లయ్యనాయుడు, సంఘ పెద్దలు, ఎం.రవినాగేశ్వరరావు, ఎం.గోపాలకృష్ణ, కాలే సురేష్, యండమూరి శివకేశవ, యండమూరి సత్తిబాబు, దుగ్గిరాల చిన్ని పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు


ఆందోళన చేస్తున్న బీసీ బాలుర వసతిగృహ విద్యార్థులు

రాజోలు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాజోలు జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతిగృహంలో ఆకలి కేకలు వినపడుతున్నాయి. వార్డెన్ రాకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హాస్టల్‌లో 40మంది ఉంటున్నారు. వారు వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులుబీసీ వసతిగృహంలో చేరారు. రాజోలు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించి మరలా బీసీ బాలుర హాస్టల్‌కు చేరుకుంటారు. రెండేళ్ల నుంచి బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ పాండురంగ హాస్టల్‌కు సరిగా రావడం లేదని బాలుర హాస్టల్ వద్ద విద్యార్థులు ఆదివారం ఆందోళన చేశారు. వార్డెన్ రావాలి ఆకలి తీర్చాలి అంటూ నినాదాలు చేశారు. రెండు నెలల నుంచి మెనూ ప్రకారం వార్డెన్ ఆహారం పెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. వార్డెన్ నానా మాటలు అంటున్నారని విద్యార్థులు వాపోయారు. ప్రతీరోజు ఉదయం టిఫిన్, గుడ్డు, పాలు ఇవ్వడం లేదని విద్యార్థులు తెలిపారు. రెండు నెలలుగా హాస్టల్ ఆయా కిరాణా సరుకులు, కూరగాయలు తెచ్చి ఒకపూట మజ్జిగన్నం పెట్టి విద్యార్థులు అర్ధాకలితో కాలం వెళ్లదీస్తున్నారు.

మానసిక వేదనకు గురవుతున్నాం
హాస్టల్ వార్డెన్ పాండురంగ వివరణ

పది నెలలుగా ప్రభుత్వం నుంచి మెస్ బిల్లులు మంజూరు కావడం లేదు. మూడు నెలలుగా మాకు జీతాలు రావడం లేదు. దీంతో అనేక రకాల మానసిక ఇబ్బందులకు గురవుతున్నాం.

వేగవంతంగా సభ్యత్వాల నమోదు

అంతర్వేది, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): బీజేపీ సఖినేటిపల్లి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు పట్టాపు సూర్యప్రకాశరావు అధ్యక్షతన అంతర్వేదిపాలెంలో దంతులూరి సీతారామరాజు ఇంటి వద్ద ఆదివారం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి క్రియాశీలక సభ్యత్వ ప్రముఖ్ మాలే శ్రీనివాస నగేష్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, కార్యకర్తలు, నాయకులు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. 15వ తేదీలోపు బూత్ కమిటీలు పూర్తవ్వాలని పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్ర కిసాన్ మోర్చా డ్రైనేజీ సెల్ కన్వీనర్ చెంపాటి శివరామకృష్ణంరాజు, నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు, పోతురాజు సురేష్, పోలిశెట్టి గంగాశ్రీగిరిబాబు, కొల్లాబత్తుల నాగభూషణం, బొమ్మిడి స్వామి, యెనుముల సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ముమ్మిడివరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం వద్ద అయ్యప్పస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో పడిపూజ, భజన నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వాములు పేటతుళ్లై ఆడుతూ పడిపూజ, భజన నిర్వహించారు. 18వ సారి మాలధారణ చేసిన ఐదుగురు స్వాములకు గురుస్వామి జగ్గప్పరాజు చేతులమీదుగా సేవాసమితి సత్కరించింది. సరిపెల్ల రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో భజన బృందం ఆలపించిన అయ్యప్పస్వామి భజన గీతాలు అలరించాయి. కార్యక్రమంలో పెన్మెత్స సీతారాముడు, కాజులూరి రామలింగేశ్వరరావు, జగతా తాతాజీ, ఫణి, సిద్ధిన రమణ, చంటి, చిన్నారావు, మొల్లేటి లక్ష్మణరావు, జగతా విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

ముమ్మిడివరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలోని తారా జూనియర్, డిగ్రీ కళాశాలలో తారాకుమారి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, అయినవిల్లి మండలాల్లోని 9,10తరగతుల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. విజేతలను సీఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్ఐ డి.జ్వాలాసాగర్, కళాశాల వ్యవస్థాపకుడు జి.సత్యనారాయణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జీవీకే సుమంత్, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, ఏవో వై.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

అరబిందో బకాయిలను తక్షణం చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న 104 సిబ్బంది

అమలాపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): 104 అంబులెన్సు సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు డిమాండు చేశారు. ఏపీ 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నా శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఐవీ ధర్నా శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. 104 సిబ్బంది న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. 104సిబ్బంది ప్లకార్డులు చేతబూని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అరబిందో యాజమాన్యం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గుదే దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, ఉపాధ్యక్షుడు భాస్కరరావు, సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, ధర్నా శిబిరంలో మాట్లాడారు. ధర్నాలో ఉద్యోగ సంఘ నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఎస్తేరు రాణి, సీత, దైవకృప, పి.చంద్రశేఖర్, పి.త్రిమూర్తులు, బి.శ్రీనివాసరావు, కె.ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

ముమ్మిడివరం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో బుద్ధిస్టులంతా ముఖ్య పాత్ర పోషించాలని సామాజిక న్యాయవేదిక అధ్యక్షుడు ఎస్ఆర్ వేమన సూచించారు. ఆదివారం ముమ్మిడివరం నగర పంచాయతీ రాంజీనగర్‌లో దుక్కిపాటి సూర్యనారాయణ స్వగృహం ఆవరణలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి వేమన అతిథిగా మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశించిన ప్రబుద్ధ భారత్ నిర్మాణానికి దేశ మూలవాసులైన బుద్ధిస్టులంతా భాగస్వాములై విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో బుద్ధిస్టులు, అంబేడ్కరీయులు పాలు పంచుకోవాలన్నారు. తొలుత అంబేడ్కర్, గౌతమ బుద్ధుని చిత్రపటాలకు పి.సుధీర్, వెంకటరమణలు పూలమాలలువేసి బుద్ధ వందనంచేసి జెండా ఆవిష్కరించారు. బుడితి బాబూరాజేంద్రప్రసాద్, సకిలే పృథ్వీరాజ్, ఎం.ఆశీర్వాదం, కవి వెంకటచారి, గిడ్ల రమేష్, టి.వెంకటేశ్వరరావు, శరత్, కాశి పరశురామ్, ఆంజనేయులుపాల్గొన్నారు.

సేవాదృక్పథంతో ముందుకు సాగాలి


అమలాపురం శెట్టిబలిజ వనసమారాధన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ఐ.పోలవరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సేవాదృక్పథంతో ముందుకు సాగాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆదివారం మురమళ్ల శెట్టిబలిజ కార్తీకవన సమారాధనలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని మంత్రి ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ నిధులు ఏమైపోయాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేతివృత్తి కార్మికులకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని అన్నారు. మండలంలో శెట్టిబలిజ కల్యాణమండపం నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుచ్చిబాబు అన్నారు. మూడు సార్లు ఎంపీటీసీగా గెలిచిన కేశనకుర్రు ఎంపీటీసీ వనచర్ల వెంకటేశ్వరరావును మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, కుడుపూడి శ్రీమన్నారాయణ, వనచర్ల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి గణేష్, ఇళ్ల నారాయణ, విత్తనాల సత్యమూర్తి, ఇళ్ల సురేష్ పాల్గొన్నారు. అమలాపురంలో జరిగే శెట్టిబలిజ వనసమారాధన బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

'పి.గన్నవరం' కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా చిట్టిబాబు

మామిడికుదురు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును నియమించారు. ఏపీసీసీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిళ రాష్ట్రంలోని నియోజకవర్గాల ఇన్‌చార్జిలను మార్పులు చేశారు. ఈమార్పుల్లో భాగంగా పి.గన్నవరం నియోజకవర్గానికి చిట్టిబాబును నియమించినట్టు ఉత్తర్వులిచ్చారు. చిట్టిబాబును ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

రోడ్లను మెరుగుపరుస్తా

మలికిపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాజోలు నియోజకవర్గంలో పలు రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్ల నిర్మాణానికి ముందుకు వెళుతున్నట్టు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. విశ్వేశ్వరాయపురంలో ఆదివారం వేప చెట్టు డ్రెయిన్‌పై శిథిలావస్థలో ఉన్న కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈకల్వర్టు నిర్మాణానికి రూ.32లక్షలు మంజూరైందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన హెలీన, ఎంపీపీ ఎంవీ సత్యవాణి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, చెల్లుబోయిన హరికృష్ణ, చాగంటి స్వామి, గుబ్బల శ్రీనివాస్, మల్లిపూడి సత్తిబాబు, నల్లి మోహనరావు, దొంగ సతీష్, సుందర శ్రీను పాల్గొన్నారు.

వనసమారాధనలు ఆత్మీయతకు చిహ్నం

మలికిపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా మలికిపురంలో కాపు కార్తీకమాస వనసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. అదే విధంగా బాష్యం స్కూలు ఆవరణలో నిర్వహించిన మలికిపురం శెట్టిబలిజ కార్తీక వనసమారాధనలో కూడా ఆయన పాల్గొన్నారు. గుండుబోగుల పెద్దకాపు, దిండి సత్యనారాయణ, జక్కంపూడి శ్రీదేవి, బొల్లం ప్రసాద్, మాలే శ్రీనివాసనగేష్, పినిశెట్టి బుజ్జి, తిమ్మన రాజు, అడబాల శేషారావు పాల్గొన్నారు. శెట్టిబలిజ సమారాధనలో గుబ్బల ఉమా, గుబ్బల ఫణి పా

డ్రెయిన్ తలుపులేక 400 ఎకరాల్లో ఉప్పునీరు


చుంచుల డ్రెయిన్ తలుపు ఊడి ఉప్పునీరు ఎగదన్నుతున్న దృశ్యం

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

అల్లవరం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): బెండమూర్లంక చుంచుల మురుగు కాలువ నుంచి మురుగునీరు పంచనది డ్రెయిన్‌లో దిగేలా పూర్వం ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ సిస్టమ్ తలుపు పాడై ఉప్పునీరు ఎగదన్నుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఉప్పునీరు ఎగదన్ని సుమారు 400ఎకరాలు ఆయకట్టు వరిసాగుకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఆరు నెలలుగా తలుపు పెట్టాలని డ్రెయిన్స్ ఉన్నతాధికారులకు చెప్పినప్పటికి పట్టించుకోలేదన్నారు. ఆ తలుపు పెట్టకుంటే దాళ్వా పంట నారుమడులు పోసే దారిలేక వరిసాగు చేయలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తలుపు లేక వరిచేలు పాడైపోయాయని చెబుతున్నారు. అధికారులు స్పందించకుంటే మరో సారి బెండమూర్లంక నుంచి పంట విరామం పాటిస్తామన్నారు. ఇప్పటికే సార్వా పంట కోల్పోయినందున ఉద్యమం తప్పదని పేర్కొన్నారు. డ్రెయిన్స్ అధికారులు స్పందించి చుంచుల మురుగు కాలువలో యుద్ధప్రాతిపదికన తలుపులు పెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్‌కు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోకుంటే ఉద్యమిస్తాం:
యాళ్ల బ్రహ్మానందం, కోనసీమ రైతు సంఘం అధ్యక్షుడు

చుంచుల డ్రెయిన్ తలుపు లేక ఉప్పునీరు ఎగదన్నుతుందని డ్రెయిన్స్ డీఈఈతో పాటు అధికారులకు ఆరు నెలలుగా చెబుతున్నాం. తలుపు పెట్టకుంటే ఉద్యమిస్తాం. గతంలో పంట విరామం ప్రకటించిన బెండమూర్లంక నుంచే మరోసారి పంట విరామం పాటిస్తామని, దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

గ్రీన్‌ల్యాండ్ ఫంక్షన్ హాలు ప్రారంభం




ముమ్మిడివరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సామాజిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఫంక్షన్ హాలును నిర్వహించాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో నూతనంగా నిర్మించిన గ్రీన్‌ల్యాండ్ ఫంక్షన్‌హాలును ఆదివారం రాత్రి వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫంక్షన్ హాలును వ్యాపార దృక్పథంతో కాకుండా సామాన్యులు సైతం వివాహాది కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అందుబాటులో ఉండేలా నిర్వహించాలన్నారు. ముమ్మిడివరంలో నిర్మించిన గ్రీన్‌ల్యాండ్ అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో విక్టరీ వెంకటరెడ్డి, గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, పొద్దోకు నారాయణరావు, చింతపల్లి అజయ్‌కుమార్, గంధం పల్లంరాజు, కల్వకొలను తాతాజీ, తాడి నరసింహారావు, చోడపనీడి చక్రధరరావు, పోలిశెట్టి వెంకటేశ్వరరావు, దాట్ల బాబు, యాళ్ల ఉదయ్, దొమ్మేటి రమణకుమార్, గుద్దటి జమ్మి, రంబాల రమేష్, దూడల స్వామినాయుడు, ముత్యాల జయలక్ష్మి, చవటపల్లి నాగు, విళ్ల వీరాస్వామినాయుడు, పెన్మెత్స జగ్గప్పరాజు, గొల్లపల్లి గోపి, సత్తి నూకరాజుల, ఆకాశం శ్రీను కురసాల శివబాబు, పాయసం చిన్నీ, సలాది రామచంద్రరావు, జగతా బాబ్జి పాల్గొన్నారు.

కోనసీమ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

అంబాజీపేట, నవంబరు10(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రాలు, నదులు, సాగరతీరాలు, పచ్చని తివాచి, పొడవైన కొబ్బరిచెట్లు ఉన్న కోనసీమను పర్యటక కేంద్రంగా మరింత అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తానని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ అన్నారు. పర్యటకంగా ఉన్న ఈప్రాంతంలో పర్యాటకులు సేదతీరేందుకు రిసార్ట్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గంగలకుర్రులో అరిగెల రాంబాబు ఏర్పాటుచేసిన అరిగెల గ్రీన్‌రిసార్ట్స్‌ను ఎంపీ హరీష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు, టీడీపీ నాయకుడు గంధం పల్లంరాజులు ఆదివారం ప్రారంభించారు. ఎంఎస్‌వీ ప్రసాద్, టీడీపీ నాయకులు అరిగెల బలరామమూర్తి, మోకా వెంకటసుబ్బారావు, పెదపూడి శ్రీనివాసరావు, మందా రాజేష్ పాల్గొన్నారు.

స్వామినాయుడుకు అభినందనల వెల్లువ



అమలాపురం టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నియమితులైన అల్లాడ స్వామినాయుడును నాయకులు, కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు. మాజీ మంత్రి డాక్టర్ మెట్ల స్వగృహం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు స్వామినాయుడును సన్మానించారు. కూటమి నాయకుడు పెచ్చెట్టి విజయలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, వేగిరాజు వెంకట్రాజు, కంచిపల్లి అబ్బులు, శిరంగు కుమార్, గోకరకొండ హరిబాబు, గంపల దుర్గాప్రసాద్, చిక్కం భీముడు, బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్ సత్కరించారు.

ఘనంగా యాదవ కార్తీక వనసమారాధన

పి.గన్నవరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి):లంకలగన్నవరం డొక్కా వారి తోటలో నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. సంఘ అధ్యక్షుడు నాగళ్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండలాలు వారీగా మొదటి, ద్వితీయ స్థానం సాధించిన వారికి జ్ఞాపికలను అందించారు. అనంతరం ఇతర నియోజకవర్గాల నుంచి విచ్చేసిన యాదవ సంఘం అధ్యక్షులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యాదవసంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘ సేవలు అమూల్యం

మామిడికుదురు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘ సేవలు అమూల్యమైనవని ఎంఈవో మోకా వెంకన్నబాబు పేర్కొన్నారు. ఆదుర్రు హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న కొంబత్తుల రాకేష్ అనే విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతుండడాన్ని తెలుసుకుని సంఘ సభ్యులు సమకూర్చిన రూ.21,601 ఆర్థికసాయంగా బాధిత బాలుడికి ఎంఈవో ఆదివారం అందించారు. కార్యక్రమంలో పెయ్యల వీరభద్రరావు, భూపతి మనోహర్‌రాజు, కారుపల్లి కల్యాణ్‌బాబు, నేల శ్రీనివాసరావు, బత్తుల రమేష్‌బాబు, బయ్యా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ముమ్మిడివరం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సబ్బతి ధర్మారావు మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. సీహెచ్ గున్నేపల్లి నల్లావారిపేటకు చెందిన టీడీపీ నాయకుడు సబ్బతి ధర్మారావు ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆదివారం ధర్మారావు కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తంచేశారు. ధర్మారావు చిత్రపటానికి పూలమాలలువేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గుత్తు సాయి, చెల్లి అశోక్, యాళ్ల ఉదయ్, సబ్బతి ఫణీశ్వరరావు, మెండి కమల, సకిలే సూర్యనారాయణ, విత్తనాల సుబ్రహ్మణ్యం, గంటి బుజ్జి, గంటి రవివర్మ ఉన్నారు.

ప్రభుత్వ సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలి

అంతర్వేది, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ విత్తనాలను సకాలంలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. మోరిపోడు గ్రామంలో సబ్సిడీపై వరి విత్తనాలను రైతులకు ఆదివారం ఎమ్మెల్యే దేవ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు (పెద్దకాపు), మండల అధ్యక్షుడు గుబ్బల ఫణికుమార్, ముప్పర్తి నాని, సర్పంచ్ ముప్పర్తి అలివేలుగంగాత్రివేణి, ఎంపీపీ వీరా మల్లిబాబు, ఎంపీటీసీ బళ్ల సుభాషిణి, ఉపసర్పంచ్ కడలి శ్రీను, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అరుదైన అవకాశం

కాట్రేనికోన, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ చిత్రకారులందరినీ ఒక చోట చేరుస్తూ వారి చిత్రకళా ప్రస్థానం, ప్రతిభను తెలుపుతూ ప్రముఖ జాతీయ స్థాయి అంతర్జాల పత్రిక 64కళలు.కాం సంస్థ దాదాపుగా 300మంది చిత్రకారులతో ప్రచురించిన ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకంలో కాట్రేనికోన మండలానికి చెందిన అంజి ఆకొండికి స్థానం లభించింది. విజయవాడ బెరమ్‌పార్కు భవానీనగర్‌లో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఈపుస్తకాన్ని ఆవిష్కరించారు. అంజి ఆకొండి ఈపుస్తకాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, 64కళలు. కాం వ్యవస్థాపకుడు వైకళాసాగర్ పాల్గొన్నారు.

అప్పనపల్లికి గోవింద మాలధారుల పాదయాత్ర

మామిడికుదురు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పొదలాడ నుంచి అప్పనపల్లి బాలబాలాజీస్వామి సన్నిధికి 53మంది గోవింద మాలధారుల పాదయాత్ర ఆదివారం వచ్చారు. దత్తాత్రేయ పీఠానికి చెందిన గోవింద మాలధారులు జగన్నపేట, నగరం, మామిడికుదురు మీదుగా అప్పనపల్లి వరకు పాదయాత్ర సాగింది. బాలబాలాజీ సన్నిధిలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. 14సార్లు తాము మాల ధరించి బాలబాలాజీ సన్నిధికి పాదయాత్ర చేస్తున్నామని, ఈ నెల 24వ తేదీన రాజోలు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఇరుముడి ధరించి తిరుపతి వెళుతున్నట్టు తెలిపారు.

ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

ముమ్మిడివరం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అపరిచితుల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్ సూచించారు. ముమ్మిడివరంలోని తారా కళాశాలలో ఆదివారం మహిళా సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ డి.జ్వాలాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేసిన సమాచారాన్ని గోప్యంగా ఉంచి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుడుపూడి శ్రీనివాస్, కరస్పాండెంట్ జి.సుమంత్, పి.సుధీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దారు

అంబాజీపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహశీల్దారు జె.వెంకటేశ్వరి పరిశీలించారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఓటు దరఖాస్తులను రెండు రోజులు స్వీకరిస్తామన్నారు.

జ్యోతిర్లింగ స్వర్ణమందిర యాత్ర

అంబాజీపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు కార్తీకమాసం సందర్భంగా అంబాజీపేటలో సోమనాదేశ్వర జ్యోతిర్లింగ స్వర్ణమందిర రథ యాత్ర నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో స్థానిక కన్యాకపరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. తొలుత రథయాత్రకు మహిళలు ఘనస్వాగతం పలికారు.

కుండలేశ్వరానికి పోటెత్తిన భక్తులు

కాట్రేనికోన, నవంబరు10(ఆంధ్రజ్యోతి): కుండలేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు. వేకువజామున వృద్ధగౌతమిలో పుణ్యస్నానాలాచరించి గోదావరి మాత గుడిలో పూజలు చేశారు. కుండలేశ్వరుని దర్శించుకుని పూజలు చేశారు. దేవాలయ ఆవరణలో నిర్వహించాన అన్నదానంలో 4300మంది పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 24టూరిస్టు బస్సుల ద్వారా భక్తులు ఆలయానికి వచ్చినట్టు ఈవో తెలిపారు.

రూ.40లక్షలతో ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతులు

అంతర్వేది, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి, మలికిపురం మండలాల సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న చొప్పలవారి వంతెన నుంచి మోరిపోడు, మోరి గ్రామాల మీదుగా పీహెచ్‌సీ వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతు పనులు చేసేందుకు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆదివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు (పెద్దకాపు), మండల అధ్యక్షుడు గుబ్బల ఫణికుమార్, ముప్పర్తి నాని, సర్పంచ్ ముప్పర్తి అలివేలుగంగాత్రివేణి, ఎంపీపీ వీరా మల్లిబాబు, ఎంపీటీసీ బళ్ల సుభాషిణి, ఉపసర్పంచ్ కడలి శ్రీను, ఆర్‌అండ్‌బీ జేఈ సురేష్, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంతర్వేది బీచ్‌లో పర్యాటకుల సందడి

అంతర్వేది, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): దక్షిణకాశీగా విరాజిల్లుతున్న అంతర్వేది సాగర సంగమ తీరాన భక్తులు, పర్యాటకులు, సందర్శకులు ఆదివారం సందడి చేశారు. పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు క్షేత్రంలోని ఆలయాలను సందర్శించారు. అనంతరం లైట్‌హౌస్, అన్నాచెల్లులు గట్టు, సాగర సంగమం, బీచ్‌లో పర్యటించారు. కార్తీకమాసం కావడంతో వేలాది మంది సాయంత్రం వేళలో బీచ్‌లో సెల్ఫీలు, ఆటపాటలతో సందడి చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు సరుగుడు తోటల్లో కార్తీకమాస వన భోజనాలు నిర్వహించుకున్నారు.

విద్యార్థులకు రుచికరంగా భోజనాలు అందించాలి

రాజోలు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమశాఖ ప్రభుత్వ బాలుర నంబరు-1 వసతి గృహాన్ని, రాజోలు సమీకృత బాలికల వసతిగృహాన్ని కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్ ఆదివారం సందర్శించారు. ఎస్సీ నంబర్-1 హాస్టల్‌ను ఆయన సందర్శించి విద్యార్థులకు అందుతున్న భోజన వసతులపై ఆరా తీశారు. ప్రతీ రోజు భోజనం, కూరలు రుచికరంగా ఉంటున్నాయా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రోజు కావడంతో బిర్యానీ, చికెన్ కూర ఏర్పాటు చేశారు. స్వయంగా విద్యార్థులకు కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ వడ్డించారు. అనంతరం రాజోలు సమీకృత బాలికల వసతిగృహాన్ని కూడా ఆయన సందర్శించారు.

అన్నదమ్ములకు డాక్టరేట్‌లు

అమలాపురం టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన ఇంటర్నేషనల్ పీస్ కాన్ఫరెన్సులో అమలాపురం పట్టణానికి చెందిన అన్నదమ్ములు చిక్కం సాంబశివరావు, శాంతిస్వరూప్ డాక్టరేట్‌తో పాటు గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ రికార్డ్సులో స్థానం దక్కించుకున్నారు. దేశ వ్యాప్తంగా విభిన్న రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు-ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీల సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి శ్రీలంకకు చెందిన అహ్మద్ సాదిక్, ముష్తిమొయిన్, భారత టెలీకమ్యూనికేషన్స్ మినిస్ట్రీ సభ్యుడు డాక్టర్ సాకేత్‌కర్నాడే నుంచి డాక్టరేట్‌లను అందుకున్నారు. అమలాపురం కేంద్రంగా ఎస్ఎస్ఆర్ఎల్టీ ట్రైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సేవలు అందిస్తున్న సీఈవో సాంబశివరావు, సీఎఫ్‌వో శాంతిస్వరూప్ డాక్టరేట్లను అందుకోవడంతో పాటు గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ రికార్డులను అందుకున్నారు. వైవిధ్యమైన పద్ధతుల్లో చేసిన పరిశోధనలతో పాటు అకడమిక్ కాంపిటేటివ్ పర్సనల్, ప్రొఫెషనల్ రంగాల్లో రచించిన పుస్తకాలు, శిక్షణలను గుర్తించి గ్లోబల్ బుక్ ఆఫ్ఎక్సలెన్స్ రికార్డులు అందజేశారు. సోదరులిద్దరినీ పట్టణానికి చెందిన ప్రముఖులు అభినందించారు.

మోటారు సైకిల్ చోరీ

ముమ్మిడివరం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర రాజుపాలేనికి చెందిన కొప్పిశెట్టి సురేష్ శనివారం రాత్రి మోటారు సైకిల్ సుజికి యాక్సిస్‌ను ఇంటి బయట పార్కు చేశాడు. ఉదయం చూడగా మోటారుసైకిల్ చోరీకి గురైనట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మోటారుసైకిల్‌లో ట్యాబ్ కూడా ఉందన్నాడు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు దర్యాప్తు చేపట్టారు.

పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మృతి



మామిడికుదురు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పాశర్లపూడి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు యూవీవీ సత్యనారాయణ ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన గతంలో మాలమహానాడు మండలాధ్యక్షుడిగా, వైసీపీ నాయకుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన మృతి పట్ల రాజోలు మండల షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘ సభ్యులు, వైసీపీ నాయకులు సంతాపం తెలిపారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఆర్డీవో

ఉప్పలగుప్తం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అమలాపురం ఆర్డీవో కె.మాధవి ఆదివారం చల్లపల్లి, గోపవరం గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఓటర్ల జాబితాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలపై ఆరా తీశారు. తహసీల్దార్ వాసా దివాకర్ ఆమె ఉన్నారు.

విశ్వేశ్వరునికి భస్మాభిషేకం

అంబాజీపేట, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మాచవరం కోటివారిఅగ్రహారంలోఉన్న శ్రీభువనేశ్వరి సమేత విశ్వేశ్వరునికి ఆదివారం భస్మాభిషేకం(విభూది) జరిగింది. అర్చకులు ప్రవీణ్‌కుమార్, సుభద్రరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనారోగ్య దోష నివారణార్థం విశ్వేశ్వరస్వామికి సహా మృత్యుంజయ భస్మాభిషేకం నిర్వహించారు.

మూసుకుపోయిన పంటకాలువ

- రైతులకు సాగునీటి కష్టాలు
- సాగునీరు అందక సాగుకు రూ.4వేలు అదనం



ఆలమూరు మండలం సంధిపూడి వద్ద పంటకాలువ దుస్థితి

ఆలమూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పంటకాలువలకు కనీస మర్మతులు లేకపోవడంతో పూర్తిగా మూసుకుపోవడంతో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఆలమూరు మండలం సంధిపూడి వద్ద ఆలమూరు ప్రధాన కాలువ ఐదారేళ్లుగా తవ్వకాలు చేపట్టకపోవడంతో అధ్వానంగా మారింది. దీంతో సాగునీరు చేరక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలమూరు లాకుల వద్ద నుంచి వచ్చే కాలువ ఆలమూరు, చింతలూరు మీదుగా సంధిపూడి నుంచి వెదురుమూడి వరకు సాగుతుంది. అయితే చింతలూరు తరువాత కాలువ పూర్తిగా మూసుకుపోవడంతో దాదాపు మూడు నాలుగు వందల ఎకరాలకు సాగునీరు చేరడం లేదు. ముఖ్యంగా సంధిపూడి, అంగర, వెదురుమూడి ఆయకట్టుకు భూములకు సాగునీరు అందకపోవడంతో బోర్లపై సాగు చేస్తున్నారు. దీంతో ప్రతీ పంటకు రూ.మూడు నుంచి నాలుగు వేలు అదనంగా ఖర్చు అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రతీ ఏటా సాగునీరు కోసం పంటకాలువకు మరమ్మతులు చేపట్టేవారు. అయితే ఇటీవల కాలంలో సాగునీటి సంఘాలు లేకపోవడంతో పంటకాలువలకు నిధులు మంజూరు కాకపోవడం వంటి సమస్యలతో పంటకాలువలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఈనేపథ్యంలోనే సంధిపూడి పంటకాలువకు శాపంగా మారింది. వచ్చే దాళ్వా సీజన్‌కైనా అధికారులు దృష్టి పెట్టి మరమ్మతులు చేపట్టి కాలువ దిగువ భూములకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

సాగునీరు అందక సాగుకు అదనపు ఖర్చు
-అడపా వీర్రాజు, రైతు, సంధిపూడి,



సాగునీరు సక్రమంగా చేరకపోవడంతో రైతులకు ప్రతీ పంటకు నీటి కోసం అదనంగా రూ.నాలుగు వేల వరకు ఖర్చు అవుతుంది. తాము క్రమం తప్పకుండా సాగునీరు కోసం నీటితీరువా పన్నును చెల్లిస్తునే ఉన్నాం. కాని మాకు సాగునీటి కాలువ పూర్తిగా మూసుకుపోయి నీరు చేరడం లేదు.

నిరుపయోగంగా కిస్కిమోలు

మండపేట, నవంబరు 10(ఆంధ్ర జ్యోతి): వైసీపీ ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో రైతుల కోసం ఏర్పా టు చేసిన కిస్కిమోలు మూలకు చేరాయి. రైతుసేవా కేంద్రాల్లో రైతులు ఎరువులు, పురుగు మందులు విత్తనాలు బుక్‌చేసుకు నేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ఇక్కడ బుక్‌చేసుకున్న తర్వాత రైతుభరోసా కేంద్రాల్లో తమ గ్రామాల్లో ఎరువులు విత్తనాలు ఆయా కేంద్రాల ద్వారా పొందేందుకు వీలుగా వీటిని సేవాకేంద్రాల్లో ఏర్పాటు చేశారు. అయితే ఆరు నెలల నుంచి ఈయంత్రాలు మూలకు చేరాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. మండపేట మండలంలో ఉన్న 23 రైతు సేవాకేంద్రాల్లో ఈయంత్రాలు మూలకు చేరాయి. అలాగే నియోజకవర్గంలో కూడా ఈయంత్రాలన్నీ కూడా మూలకు చేరాయి. ఇంటర్‌నెట్ వైఫే ద్వారా పనిచేసే వీటిని పట్టించుకునేవారే లేకుండా పోయారు. మండపేట మండలంలో 23 యంత్రాలు మూలకు చేరాయి. ఈమిషనరీని వైసీపీ ప్రభుత్వం 2020లో రైతు సేవాకేంద్రాల్లో ఏర్పాటు చేసింది. నాలుగేళ్ల పాటు పనిచేసిన ఈయంత్రాలు ఇప్పుడు పని చేయడటం లేదు. నిరుపయోగంగా మారిన యంత్రాలను విని యోగంలోకి తీసుకురావాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



మండపేట వ్యవసాయాధికారి కార్యాలయంలో మూలకు చేరిన కిస్కిమో యంత్రం

యువకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కొత్తపేట శివారు రాముడునూతిమెరక గ్రామానికి చెందిన దంగేటి శేఖర్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గుర్తై రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో మండల యువశెట్టి బలిజ సంఘం స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం రూ.30వేల ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో యువశెట్టి బలిజ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు నీతి కథలు



ఆత్రేయపురం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖాగ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగి అల్లు రామకృష్ణ విద్యార్థులకు నీతికథలు బోధించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నమఃశివాయ తదితరులు పాల్గొన్నారు.

వేంకన్న ఆదాయం రూ.5.96లక్షలు

ఆత్రేయపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక ఆదివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి అష్టోత్తర పూజలు, నిత్యకళ్యాణాలు నిర్వహించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.5,96,628లభించినట్టు ఉపకమీషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



మొదలైన సీజనల్ వ్యాపారం

- వెచ్చని దుస్తులు వచ్చేసాయి..
- జిల్లాలో ప్రారంభమైన చలి
- అందుబాటులో ఉన్న దుస్తులు



రావులపాలెంలో రహదారుల చెంతన అమ్మేందుకు సిద్ధంగా ఉన్న మంకీక్యాపులు, చిన్నారుల స్వెటర్లు

రావులపాలెం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): శీతకాలం మొదలు కావడంతో వెచ్చని దుస్తులు వచ్చేశాయ్. జిల్లాలో రోజురోజుకి చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో ఉదయం సమయంలో వాకింగ్‌కు వెళ్లే వారంతా స్వెటర్లు, మంకీక్యాపులు ధరించి వెళ్లాల్సిన పరిస్థితి. చలి పుణ్యమాని ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు, మంకీ క్యాపులు, మఫ్లర్, రగ్గులు అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రస్తుతమంతా స్వెటర్ల ట్రెండ్ నడుస్తోంది. ఒడిషా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలతో పాటు నేపాల్ నుంచి వచ్చిన వ్యాపారులు రావులపాలెం రహదారుల వెంబడి దుకాణాలు ఏర్పాటుచేసి విక్రయాలు సాగిస్తున్నారు. అదే విధంగా ఈ వ్యాపారులు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లోనూ, మండల కేంద్రాల్లోనూ ముఖ్యకూడలిల వద్ద రహదారుల చెంతన దుకాణాలు ఏర్పాటు చేసి జోరుగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఈసీజనల్ వ్యాపారులు కొనుగోలు దారులను ఆకర్షించేందుకు వివిధ రకాల స్వెటర్లు, మోడల్ మంకీక్యాపులు, చిన్నారుల కోసం బొమ్మలతో కూడిన స్వెటర్లు తదితర వాటిని వ్యాపార సముదాయాల్లో బయటకు ఆకర్షణీయంగా కనిపించే విధంగా ఏర్పాటు చేసి విక్రయాలు చేసుకుంటున్నారు. షాపుల్లో కంటే వీరి వద్ద తక్కువ ధరకు లభిస్తుండటంతో ప్రజలు కూడా వీరి దగ్గర కొనేందుకు మొగ్గుచూపుతున్నారు. నాణ్యత డిజైన్లను బట్టి స్వెటర్ రూ.300 నుంచి రూ.700 వరకు, చెవులకు రక్షణగా నిలిచే కాన్‌పట్టీలు రూ.40 నుంచి రూ.120 వరకు, మంకీ క్యాప్స్ రూ.70 నుంచి రూ.150వరకు, చేతి గ్లౌజ్‌లు రూ.100, రగ్గులు రూ.800 నుంచి రూ.1500వరకు వీరి వద్ద లభిస్తున్నాయి.

వెంకన్న ఆలయంలో హైకోర్టు జడ్జి, ఎస్పీ పూజలు



హైకోర్టు జస్టిస్ మహేశ్వరరావు దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం
వేంకన్న ఆలయంలో ఎస్పీకి స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి కె.మహేశ్వరరావు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. తొలుత అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వేద ఆశీర్వచనం అందుకున్నారు. ఎస్పీ బి.కృష్ణారావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు స్వామివారి చిత్రపటం అందచేశారు.

టెట్‌లో ప్రతిభచూపిన అభ్యర్థులకు మంత్రి అభినందన



టెట్‌లో ప్రతిభ చూపిన చంద్రమౌళిని అభినందిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం(ద్రాక్షారామ), నవంబరు10(ఆంధ్రజ్యోతి):టెట్ పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులను మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు. మంత్రి సుభాష్ ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్, నీహాన్సి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది టెట్‌లో 150 మార్కులకు 147 మార్కులు సాధించిన దునే చంద్రమౌళికి మంత్రి సుభాష్ రూ 5వేలు, 146 మార్కులు సాధించి జి. బాగ్యసత్యలక్ష్మికి రూ 3 వేలు, 140 మార్కులు సాధించిన ఎస్.హేమగాయత్రికి రు 2వేలు అందించారు. డిఎస్సీ పరీక్షల్లో ప్రతిభ కనపరచి ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

లక్షపత్రి పూజ

అమలాపురం రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రెడ్డిపల్లి దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆదివారం గణపతి హోమం, లక్షపత్రి పూజ నిర్వహించారు. ఏకాహం జరిపించారు. అఖండ అన్నసమారాధన నిర్వహించారు.

హ్యాండ్ రైటింగ్ పోటీల్లో లక్ష్మశ్రీ ప్రతిభ



ప్రముఖ అంతర్జాతీయ టేబుల్‌టెన్నిస్ క్రీడాకారిణి పూజాసహస్రబుదే నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న లక్ష్మశ్రీ

రావులపాలెం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): రావులపాలెం భాష్యం పాఠశాలలో చదువుతున్న కొవ్వూరి లక్ష్మశ్రీ హ్యాండ్ రైటింగ్‌పోటీల్లో ప్రతిభ కనబరిచింది. పూన్నెలో జరిగిన కేపీఎల్ సీజన్-3 గ్రాండ్ ఫైనల్‌లో అండర్-6, 8 సంవత్సరాల కేటగిరి ఫైనల్లో రన్నర్‌గా నిలిచింది. ఆదివారం అక్కడ జరిగిన కార్యక్రమంలో పూజ సహస్రబుదే చేతులు మీదుగా రూ.2500 నగదు, మోమెంటో, ప్రశంసా పత్రం అందుకుంది. అక్కడ కార్యక్రమంలో సీఈవో, ఫౌండర్స్ మానస్, అభిషేక్ అవధానులు లక్ష్మశ్రీ తల్లిదండ్రులను అభినందించారు.

కోటేశ్వరరావు నియామకంపై హర్షం

అమలాపురంటౌన్,నవంబరు10(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రతిభావంతుల సంక్షేమశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా నియమించడంపై దివ్యాంగుల మహాసంఘటన్ నాయకులు నిమ్మకాయల సురేష్ హర్షం ప్రకటించారు.

నేడు పీఠంలో లక్ష బిల్వార్చన

రాయవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో సోమవారం లక్ష బిల్వార్చన నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కార్తీకశుద్ధ దశమి పురస్కరించుకుని విజయ వేంకటేశ్వరస్వామికి తులసిదళ అర్చనలు, విజయదుర్గ అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు, భవానీ సమేత అష్టలింగేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన నీరాజన మంత్ర పుష్పాలు, మహానివేదన జరపనున్నట్టు చెప్పారు. పీఠంలో విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన నిర్వహిస్తామన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

రాయవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న తమకు రక్షణ కల్పించాలని ఆదివారం రాయవరం పోలీసులను ఒక ప్రేమజంట ఆశ్రయించింది. వేర్వేరు సామాజిక వర్గాలకు చెందిన యువతీ, యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. తమకు రక్షణ కల్పించాలని వారు పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఇరు కుటుంబాలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్‌ఐ పి.బుజ్జిబాబు కౌన్సెలింగ్ ఇచ్చారు. మేజర్లు అయినందున వారికి ఇబ్బందులు కలిగించవద్దని ఎస్‌ఐ సూచించారు. ఇరు కుటుంబ సభ్యుల నుంచి పోలీసులు హామీ పత్రాలు తీసుకున్నారు.

రెండోసారి సైకిల్‌పై శబరిమలై యాత్రకు పయనం



సైకిల్‌పై శబరిమల యాత్రకు వెళుతున్న నరేంద్రస్వామి

ఆత్రేయపురం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన చెల్లు నరేంద్రస్వామి సైకిల్‌పై శబరియాత్రకు బయలుదేరారు. రెండో పర్యాయం శబరిమలకు సైకిల్‌యాత్ర ద్వారా పుణ్య క్షేత్రాలను దర్శించుకుంటూ 15 రోజుల్లో శబరిమలకు వెళ్లనున్నారు. ఆదివారం ర్యాలి అయ్యప్పస్వామి ఆలయం వద్ద సైకిల్‌యాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలి, వాడపల్లి ఆలయాలలో స్వామివారిని దర్శించుకుని సైకిల్ యాత్ర ప్రారంభించారు.



భీమేశ్వరుని దర్శనానికి బారులుతీరిన భక్తులు

భీమేశ్వరాలయం కిటకిట

- ప్రత్యేక అభిషేకాలు, పూజలు, • స్వామివారి దర్శనానికి బారులుతీరిన భక్తజనం

ద్రాక్షారామ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం రెండో ఆదివారం ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అశ్వత్థ నారాయణ వృక్షం చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేశారు. కార్తీకదీపాలు వెలిగించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అల్లు వెంకటదుర్గాభవానీ పర్యవేక్షణలో సిబ్బంది సేవలందించారు. అన్నదాన భవనంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పైండా వారి సత్రంలో భక్తులకు అన్నదానం జరిపారు.

పార్కింగ్ వసూళ్లపై భక్తుల ఫిర్యాదు: ఆలయానికి వచ్చే భక్తుల నుంచి వాహనాల పార్కింగ్‌కు అధిక రుసుము వసూళ్లపై భక్తులు ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవానీకి ఆదివారం ఫిర్యాదు చేశారు. బోర్డులు పెట్టిన రుసుంకంటే ఎక్కువ ఎందుకు వసూళ్లు చేస్తున్నారని పలువురు భక్తులు ప్రశ్నించారు. ఇంతలో ఆలయ ఈవో భవానీ పార్కింగు ప్రాంతానికి రాగా వాహనదారులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిర్దేశించిన రేట్లు మాత్రమే వసూళ్లు చేయాలని ఈవో తెలిపారు. కాంట్రాక్టరు, ఈవో మధ్య వాగ్వాదం చోటు తలెత్తగా, ఈవో ద్రాక్షారామ ఎస్‌ఐ లక్ష్మణ్‌కు ఫిర్యాదు చేశారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



రాయవరంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహిస్తున్న భక్తులు. పక్క చిత్రంలో ఆలమూరు మండలం చెముడులంకలో అయ్యప్పస్వామి పడిపూజ

ఆలమూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): చెముడులంకలో అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన ధనలక్ష్మి ఆలయ ప్రధానార్చకుడు మున్నంగి ప్రభాకరశర్మ ఏర్పాటు చేయగా, అయ్యప్పస్వామి నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. మణికంఠశర్మ మంత్రోచ్చారణలతో కలశపూజలు జరి పారు. కార్యక్రమంలో గురుస్వాములు చెల్లుబోయిన సత్యనారాయణ, కూసు శ్రీనివాస్‌తోపాటు పలు గ్రామాల అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

రాయవరంలో:

రాయవరంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ జరిపారు. గ్రామానికి చెందిన పులంగం శ్రీనివాసరెడ్డి(పీఎస్‌ఆర్) గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అయ్యప్పమాలదారులు వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామికి పూజలు జరిపిన అనంతరం భజనలు చేశారు. కార్యక్రమంలో రాయవరం పరిసర ప్రాంతాల అయ్యప్పమాలదారులు, భక్తులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘ వనసమారాధన

ఆత్రేయపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ఆదివారం సెలవు రోజు కావడంతో వన సమారాధనలతో పలుచోట్ల సందడి నెలకొంది. లొల్లలాకుల వద్ద పర్యాటకులు సందడి చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన చేశారు. సంఘ పెద్దలు కుటుంబ సమేతంగా ఉసిరిచెట్టు వద్ద పూజలు జరిపి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. వివిధ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

లొల్లలాకుల వద్ద ఉసిరిచెట్టుకు పూజలు చేస్తున్న దృశ్యం

కామనను పరామర్శించిన పల్లంరాజు

మండపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) ఏఐసీసీ సభ్యుడు కామన ప్రభాకరరావును కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదివారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లో గుండె ఆపరేషన్ చేయించుకుని స్వగ్రామం ఏడిదకు చేరుకున్న ఆయన్ను ఆదివారం వారితోపాటు పలువురు స్థానిక నేతలు పరామర్శించారు. వారి వెంట పీసీసీ జనరల్ సెక్రటరీ మల్లిపూడి రాంబాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, శివకోటి శేషసుబ్రహ్మణ్యం తదితరులు వున్నారు.

13న జనార్దనస్వామి తెప్పోత్సవం

మండపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోనున్న జనార్దనస్వామి కార్తీక దీపోత్సవం, అఖండ దీపారాధన 13న నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని బురుగుంట చెరువులో నిర్వహించే తెప్పోత్సవం, దీపోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రులు అనం రాంనారాయణరెడ్డి, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీలు, తోట త్రిమూర్తులు, కుడిపూడి సూర్యనారాయణరావు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. బురుగుంట చెరువు వద్దనున్న సీతారామక్షేత్ర ఆలయ నిర్వాహక కమిటీచే తెప్పోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

షరీఫ్ నియామకంపై హర్షం

మండపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : మైనార్టీ విభాగం రాష్ట్ర సలహాదారుడిగా శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎం షరీఫ్‌ను నియమించడంపై నూర్ బాషా సంఘ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇబ్రహీంతో పాటు పట్టణానికి చెందిన ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఈయన నియామకంపై టీడీపీ మైనార్టీసెల్ కార్యదర్శి సల్మాన్, టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు అతహూర్ రెహమాన్, ఎండీ ఖాదరి(ఖరీం) తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మండపేటలో సినీ నటుడు శ్రీకాంత్ సందడి



టీడీపీనేత కుమార్తె పెళ్లికి హాజరైన సినీనటుడు శ్రీకాంత్

మండపేట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) మండపేటలో ఆదివారం సినీ నటుడు శ్రీకాంత్ సందడి చేశారు. కపిలేశ్వరపురం మండలం అచ్యుతాపురానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్ కుమార్తె అఖిత, హైదరాబాద్‌కు చెందిన అఖిల్ వివాహం ఆదివారం ఆలమూరు రోడ్డులో వున్న బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాలులో జరిగింది. ఆదివారం ఉదయం జరిగిన వివాహానికి పలువురు రాజకీయ నాయకులతోపాటు శ్రీకాంత్ హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించిన ఆయన పలువురు అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఈ వివాహానికి అమలాపురం ఎంపీ హరీష్‌మాధుర్, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి.సత్యనారాయణ రెడ్డి, పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

మాదిగల పోరాటాన్ని గుర్తించిన ఘనత చంద్రబాబుదే

ఆలమూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాల పోరాటాన్ని గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజీవ్‌మాదిగ అన్నారు. ఆలమూరు మండలం గుమ్మిలేరులో ఏర్పాటు చేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణను వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్‌మాదిగ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు మల్లిపూడి జగ్జీవన్, సొంగ ప్రసాద్, ఎం.నికోలస్‌రాజు, బుంగ సునీల్‌దత్, మేరీ, కొల్లి శ్యాంసన్, సిర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గుమ్మిలేరులో ఏపీఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఆలమూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఆలమూరు మండలం కలవచర్ల విద్యార్థులు ఎంపికయ్యారు. రామచంద్రపురంలో 24న జరిగే పోటీలకు కలవచర్ల మదర్‌థెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఎంపికైన వారి వివరాలను కోచ్ టి.అబ్బులు తెలిపారు. బ్రౌన్‌బెల్ట్ విభాగంలో బుంగ అశ్విన్, ఖండవల్లి మహిమాకర్, బ్లూ బెల్ట్ విభాగంలో గెద్దాడ జాయ్‌కిరణ్, జి.షణ్ముక, గ్రీన్ బెల్ట్ విభాగంలో కట్టా అనుశ్రీ కార్తికేయ, వడ్డి గిరిజ, ఎల్లో బెల్ట్ విభాగంలో వడ్డి కార్తికేయ, గెద్దాడ హర్షిని ఎంపికైనట్టు చెప్పారు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను కోచ్‌లు టి.అబ్బులు, లంకే వెంకటరెడ్డి, నార్గాని చందుల్ కుమార్, టి.వెంకటలక్ష్మి, సందీప్‌కిరణ్, మెరిపే సత్యకాంత్ అభినందించారు.



రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన కలవచర్ల విద్యార్థులు